# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

**A Literary Magazine from**
**The Telugu Fine Arts Society**

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

**http://www.tfas.net    http://www.TeluguJyothi.com    Nov – Dec 2011**

## Thank You!...........Thank You!...........Thank You!

**To all writers who contributed articles, stories, poems, and cover pictures in 2011:**

Bhavaraju Bharati
Kameswari Bhamidipati
Challa Satyavathi
Chintapalli Girija Sankar
Dasika Syamaladevi
Devarakonda Venkata Subbarao
Dupati Seshukumaracharulu
Ekkaladevi Sandhyarani
Goteti Sriramarao
Gullapalli Anupama
Uma Eyyunni
Jonnalagadda Syamala
Kalyani
Kalluri Syamala
Kasinadhuni Radha
Kolli Suryanarayana
Kompella Bhaskar
Lalitha
Nellutla Navin Chandra
Nidadavolu Malathi
Nori Radhika
Kameswara Pavanaram
Diwakar Peri
Neehar Peri
Radhika
Y. Mukunda Ramarao
C.S. Rao
Rayapudi Jaya
Rayavarapu Satyavani
Monisha Sarathi
J. Syamasundari Sarma
Radhika Sastry
Vaidehi Sasidhar
G.V.R.K. Sharma
Yadukulabhushan Tammineni
Padmaja Vakkalagadda
Vedula Balakrishna Murthy
Vellanki Satyanarayanarao
Vemuri Venkata Ramanadham
Jhansi Yelamanchi
Kishor Yelamanchili
Aparna Yeluripati

**Cover Page Artists:** Turaga Chalam, Kameswari Bhamidipati

**To all donors who sponsored advertisements:**

**Dental:**
Dental Illuminations
Esthetic Dental Care

**Medical:**
Internal Medicine Group
Plainsboro Princeton Medical Assoc.
Ravi Chennapragada
Subrahmanyam Ganti
Livinston Pediatrics
Gastromed Healthcare
Simhadri Gupta

**Accounting:**
Balachandar Jayaraman

**Financial:**
Venkaiah Dama
Viswam Financial Services
George Joseph (MetLife)

**Realtors:**
Asha Vikuntam (Century21)
Rajagopal Kanukollu (Century21)
Roopa Nampally (Weichert Realtors)

**Dance:** Siddhendra Kuchipudi Art Academy
**Travel:** Shanthi Travel
**Jewelry:** SONA Jewelers
**Home improvement:** Cosmic Stone & Tile
**Indian food/catering:** Suma Foods

**To those who typed articles:** Dasika Rao, Bharati Bhavaraju, Radha Kasinadhuni, Vaidehi Sasidhar and all writers who typed their own articles!

**For producing softcopy:** Diwakar Peri

**For managing online Telugu Jyothi:** Anantha Sudhaker Uppala

*****************************************************************************************************

SEE THE NOMINATION FORM FOR TFAS BOARD OF TRUSTEES FOR THE TERM APRIL 2012 - MARCH 2014 IN THIS ISSUE (NOMINATIONS DUE JANUARY 9, 2012).

# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

## General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**
(A tax exempt and not for profit corporation)

16 St. James Street, Monroe Twp, NJ 08831

# తెలుగు జ్యోతి

సంపుటి: 28 సంచిక: 6

నవంబరు – డిసెంబరు 2011



**Board of Trustees**
**April 2010 – March 2012**

**President**
***Anand Paluri***
16 St. James Street
Monroe Twp, NJ 08831
(732) 656-1913
president@tfas.net

**Vice-President**
***Girija Kolluri***
4 Stonemeadow Ct
Plainsboro, NJ 08536
(609) 799-6303
vicepresident@tfas.net

**Secretary**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Usha Akella***
(908) 203-1060
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs**
***Jayanarayana Kureti***
(919) 667-8040
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Members of the Editorial Committee:** Jayanarayana Kureti


## మామాట

"అపి స్వర్ణమయీాం లంకా నమే లక్ష్మణ రోచతే;
జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపిగరీయసి".

లోక కంటకుడైన దశకంఠుణ్ణి నిర్జించి స్వర్ణ భూమి అయిన లంకను గెలిచిన దాశరథితో రామానుజుడి సంభాషణమిది. స్వర్ణ భూయిష్ఠ మయిన లంక అయినా, ఆఖరికి స్వర్గమయినా కూడా జననికి, జన్మభూమికి సాటిరావన్న రామన్న పలుకులు భరత జాతికి శిరోధార్యాలు. ఇది ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ఈ మధ్య కాలంలో భారత దేశం లో పల్లెటూళ్ళకి వెళ్ళే వాళ్ళు "మా పల్లె బాగా మారిపోయిందని. పట్టణపు ఛాయలు వచ్చేయని", పట్టణాలు వెళ్ళే వాళ్ళు "రోడ్లు లేవు, కరంటు లేదు, దోమలు .." అంటూ వ్యాఖ్యానాలు చేస్తారు. మనం మన వూరికి వెళ్ళేది మనవాళ్ళతో కష్ట సుఖాలు పంచుకోడానికి. వాళ్ళ కష్టాలు ఎత్తి చూపడానికి కాదు. నిన్నటి వరకూ మనం కూడా అక్కడ పెరిగిన వాళ్లమే. ఉన్న పది రోజులు ముక్కు మూసుకు కూర్చుని, మన వూరిని అమెరికాతో పోల్చి భాధపడే బదులు ఏదైనా చేస్తే బావుంటుంది. మనం వుంటున్న ప్రపంచం మారిపోవాలి – మనం పుట్టిన పల్లెలు మాత్రం అల్లాగే వుండాలనుకోవడం సబబుగా తోచదు. అల్లాగే మనం ఏదో చుట్టపు చూపుగా మన ఊరు వెళ్లి వచ్చేయడం కాకుండా అక్కడ వున్న సమస్యల పరిష్కారానికి తగిన సహాయం చెయ్యడం కూడా బావుంటుంది. సహాయం అంటే ధన సహాయం మాత్రమే కానక్కరలేదు. "యోజక స్తత్ర దుర్లభః" అన్నట్లు సరయిన మార్గదర్శకత్వం లోపం, కొరత అన్ని రంగాల్లోను కనిపిస్తుంది. మీ అనుభవం ఇప్పటి పరిస్థితుల్లో మన దేశానికి, మీ వూరికి ఎంతయినా అవసరం. మనం త్వరలో మరో కొత్త సంవంత్సరం లో అడుగు పెడుతున్నాం.

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| సంక్రాంతి సంబరాలు ఆహ్వానం | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 7 |
| మనసు విప్పి చూడు - రాధిక | 11 |
| స్మిత ప్రజ్ఞత - జొన్నలగడ్డ శ్యామల | 15 |
| సహకారం - వెల్లంకి వెంకట సత్యనారాయణ రావు | 19 |
| మా తెలుగు కవితకు - వేదుల బాలకృష్ణ మూర్తి | 20 |
| TFAS Trustee Nomination Form | 21 ,22 |
| అక్షరం పరమం పదం - నిడదవోలు మాలతి | 23 |
| అమ్మాయి సీమంతం - శ్యామలాదేవి దశిక | 27 |
| అమెరికా అమ్మమ్మ - భారతి భావరాజు | 29 |
| అలనాడు చందమామ - కామేశ్వరి భమిడిపాటి | 30 |
| యుద్ధం - డా. వైదేహి శశిధర్ | 31 |
| తెలుగుకు వెలుగు జూపండి - గోటేటి శ్రీరామారావు | 33 |
| రిఫ్లెక్షన్స్ - దివాకర్ పేరి | 38 |


**Cover: తెలుగు జ్యోతి కిరణాలు - 2011**

ఈ కొత్త సంవత్సర శుభారంభంలో ఈ విషయం దయచేసి ఆలోచించండి.. గత సంచికలో మన సంపాదకులు సూచించిన విధంగా **ఎంత మంది పాఠకులు తెలుగు జ్యోతి పీడీఎఫ్ రూపం లో విద్యుల్లేఖ ద్వారా, లేక అంతర్జాలం గొలుసు ద్వారా పొందగోరుతున్నారో దయచేసి తెలియ జేయండి.** ఇది తెలుగు జ్యోతి పదికాలాల పాటు వెలగడానికి దోహద పడుతుంది. మీరు తీసుకునే కొత్త సంవత్సర సంకల్పాల్లో ఇవి కూడా వుంటాయని ఆశిస్తూ...
**నూతన సంవత్సర శుభాకాంక్షలతో... భవదీయుడు దివాకర్ పేరి**


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

**Excellence in Gastroenterology**

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**
**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



తెలుగు కళాసమితి సభ్యులకు మరియు మిత్రుల కు నా నమస్కారములు.

Let me avail this opportunity to wish everyone a very Happy Holiday Season. Now that Thanksgiving is in the rearview mirror and Christmas, New Year and Sankranthi are fast approaching, it is time to reflect on last year and more importantly look forward to the New Year.

As the year-end is within a few days, it is time for TFAS to start gearing up for activities for the year. The first event will be the Sankranthi Celebrations, which will be held at the Sri Venkateswara Temple in Bridgewater on January 22nd. This program is entirely dedicated to the kids, where everyone interested will be given an opportunity to show case their talents in signing, dancing, drawings, reading, speaking and writing our native language, Telugu. This event will be from 9 AM to 5 PM with light lunch served. Admission to the event is set at a very nominal price of $5 for members and $10 for non members to cover the cost of the event. Every participant will receive a prize. Please do encourage your children to participate and make every effort to attend. We hope the weather will cooperate with us this time.

One of the most important responsibilities of the TFAS Executive Committee is to facilitate a smooth transition between successive teams. As the current EC term will end as of the 2012 Ugadi function, we need to have the new EC for 2012 to 2014 in-place. Towards that end, we are publishing information and sending correspondence to solicit interested members to file their nominations. I have appointed a nomination committee consisting of Dr. Ramakrishna Seethala as the Chair and Murty Bhavaraju and Rohini Kumar Vemula as the members. Raja Rao garu who has been conducting this process very diligently is out of town and will not be able to assist us this year. More details regarding these elections are enclosed in this edition of Telugu Jyothi.

Now, based on my 4-years of "fling" with TFAS, I must say this has been a very fulfilling experience and I have learned a lot. As someone said, this is a corporation and should be run as such. You come across several challenges that are very similar to what we experience in our domestic and professional life. Leadership in TFAS is truly an opportunity for someone who can dedicate the time and effort to help the organizations and grow as an individual. I certainly hope and pray that a strong leadership will prevail at TFAS to weather the storms of day to day management of this strong organization.

I humbly request to those who are interested to file a nomination to take into consideration that this organization needs people who have no self interests or agendas to run and truly care for the betterment of the organization. Having interest in TFAS due to affiliations with other organizations and/or business interests will not help TFAS be the organization it has been. We strive to avoid elections and build consensus among the interested parties to form a credible team with opportunities for all to serve. I certainly hope and pray that this tradition will continue in the future.

I am looking forward to seeing you at our next program. Please visit www.tfas.net and continue to look for our upcoming programs. Please extend your continued support in making TFAS the Organization of choice for Telugu people. Until next time……Your TFAS President **Anand Paluri**







# తెలుగు కళా సమితి

# Telugu Fine Arts Society

**Invites You To**

# సంక్రాంతి సంబరాలు

# Sankranthi Celebrations

(An Exclusive Children Program)



On January 22, 2012 (Sunday) from 9 AM to 5 PM
At Sri Venkateswara Temple Auditorium,
1075 Route 202/206, Bridgewater, NJ-08807

**Admission : $5 (members), $10 (non-members)**
**Light Lunch Will be Served**

Competitions in following categories

Sankranthi Vantalu (Cooking)
Rangoli (Muggulu)
Bommala Koluvu/Model Village
Posters/Collage
Fancy Dress
Telugu Text Reading
Telugu Poem Recital
Telugu Speaking Contest
(winners will receive prizes)

Open Participation
in the following Categories

Vocal (Classical, Folk,
Light music)
Dances (Classical, Semi-classical,
Folk and Movie)
Instrumental Music
Any Other Talent (i.e. Magic)
(Group of minimum 3 required for
the above categories)
All participants will be recognized for
their performances.

To Enroll Visit : http://www.tfas.net (registration will be first come first served basis)
Eligibility : Participants or their parents should be TFAS members by Jan 22, 2012
Last Date for Registration : 08 Jan 2012

**For more details please visit TFAS Website http://www.tfas.net or contact,**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Anand Paluri | 201 207 3214 | Girija Kolluri | 609 799 6303 | Manju Bhargava | 973 715 8944 |
| Sudhaker Uppala | 732 491 6503 | Usha Akella | 908 315 0844 | Bindu Madiraju | 732 609 1836 |
| Suresh Makam | 732 887 2064 | Vasant Naidu Tanna | 732 319 8155 | Jaya Narayana Kureti | 919 667 8040 |

.

# మెఱుపులు: నరకమునకు ద్వారములు

**- పేమూరి వేంకట రామనాథం**

నేనీమధ్య ఆలబామాలో మా శశాంక్ యొద్ద కొన్ని నెలలు ఉండటం తటస్థించి నప్పుడు, తిరిగి తిరిగి భగవద్గీతను చదువుతూ కొంతగా కాలం తృప్తి కరంగా గడిపాను. ఆ సందర్భం లో అందులోని చిరస్మరణీయములైన ఎన్నో శ్లోకాలలో ఒకటి నన్నీ వ్యాసం వ్రాయటానికి ప్రోత్సాహం కలిగించింది. ఈ వ్యాసానికి ఈ శ్లోకం ప్రత్యేకంగా ఎందుకు తీసికొన్నానో నేను తృప్తికరంగా చెప్పలేను. ఆణిముత్యాల వంటి వెన్నో శ్లోకాలు ఆ ఉద్గ్రంధంలో ఉన్నాయి గదా. నిజానికి ఈ శ్లోకం మననం చేసికొనటంలో ఆ గ్రంధంలో ఇతర శ్లోకాలెన్నింటినో మనో ఫలకంలో ఏకొంతగానో గుర్తించటం తటస్థిస్తుంది. ఈ వ్యాసానికి కధావస్తువుగా తీసికొన్న శ్లోకం 16వ అధ్యాయం లోని 21 వ శ్లోకం:

**త్రివిధం నరకస్యేదం ద్వారం నాశనమాత్మనః**

**కామః క్రోధస్తథా లోభస్తస్మాదేతత్రయం త్యజేత్**

పదముల వరుసను దీని అర్ధం ఇది: నరకమునకు మూడు విధములైన ద్వారములు కామము, క్రోధము, లోభము – ఆత్మను నాశనం చేసేవి; కావున అవి త్యజించ వలెను.

ఈ శ్లోకం సమీక్షించటంలో తొలుదొల్త గా ఒక విషయం గమనించ వలసియుంది. ఈ మూడు గుణములు నరకమునకు త్రోవ చూపేవి అన్నప్పుడు, "నరకం" అన్నదొక అవాంఛనీయ దురదృష్టం ఉన్నదన్న భావం ముందుగా గుర్తించాలి. "నరకం" ఉన్నదా అన్న ప్రశ్న రేపే వారితో ఆభావం గుఱించి ఇక్కడ చర్చ చేయనక్కఱలేదు. నరకమన్నది అవాంఛనీయ మైన దుస్థితికి మారు పదంగా అర్ధం చేసికొంటే చాలు ఈ శ్లోకం లోని భావం గమనించటానికి. అది తమ దౌర్భాగ్యం కాగూడదని మానవ సామాన్యం నిరంతరం తహతహ లాడుతూ ఉంటుంది. మనకు పైన పవిత్రమైన స్వర్గం ఉన్నదనుకుంటే, దానికి భిన్నంగా, దానికి అన్ని విధాల వ్యతిరేక మైన పరిస్థితిగా ఉన్న దానిని నరకం అని మనం అనుకుంటే చాలు, ప్రస్తుత చర్చకు. నరకం అన్న స్థలం ప్రత్యేకంగా అవాంఛ నీయమైన వాతావరణానికి అది పేరన్న దృఢవిశ్వాసం కల్గి యుంటే చాలు ఈ చర్చకు. స్వర్గం ఉన్నదని, దానికి ప్రతిగా నరకం ఉన్నదని, విశ్వసించే వారికి ఈ శ్లోకం లో దాగిన తాత్పర్యం సులభ గ్రాహ్యమను కుంటాను. సర్వమంగళంగా మన భావనలో చిత్రించుకొన్న పరిస్థితికి వ్యతిరేకమైనది, అమంగళకర మైనది, దుఃఖదాయకమైనది, అవాంఛనీయమైన వాతావరణానికి పుట్టినిల్లు అంటూ ఒకటి ఉంటే, అలాంటి దౌర్భాగ్యప్రదేశానికి ఎవరు పోవలెననుకుంటారు? దానికి త్రోవచూపే ద్వారములు – మానవునిలోని గుణాలు – మూడింటిని ఈ శ్లోకం తెలియజేస్తుంది. వీటిని గుఱించి కొంచెం విపులంగా సమీక్ష చేతాం. మానవ ప్రవర్తన – దానికి పునాది యైన భావన – కామ, క్రోధ, లోభ భావములకు లోనైనప్పుడు పర్యవసానం వినాశకరంగా ఉంటుంది, అని యీ శ్లోకం స్పష్టం చేసే భావం. ఈ మూడు మానవుని నిశ్చయంగా నాశన ముఖంగా నడిపిస్తాయి.

"కామం" అన్న శబ్దం మానవుని "కోరిక"ను తేలియ పరుస్తుంది. "ఇది నాకు కావలెను" అన్న చింతనతో ఏ కార్యము చేపట్టకూడదు. ఇది తేలిక మాటలలో స్పష్టంగా తోచినా, వాస్తవ ప్రపంచం లో మానవుని జీవితక్రమంలో ఈ ఆంక్షను పాటించటం ఎంత కష్టమో నేను వివరించనక్కఱలేదు. పోనీ, పనిచేయుట మాని వేస్తె సరిపోతుంది గదా, ఇక ఏ కోరికతో ఒక పనిని చేస్తున్నామన్న ప్రశ్న రాదు అని సులభంగా తీర్మానించుకొన వచ్చును. కాని అది అయుక్త భావనాక్రమం అవుతుంది. తనకు గల విధి – అనగా తాను చేయవలసిన కార్యం – నిర్వర్తించటం ముఖ్యం. అయితే ఆ నిర్వర్తన క్రమంలో, తన మనస్సును ఊపేది, అది తన విధి యన్న భావం తప్ప, దాని వలన తనకు ఏమి గిట్టుతుంది అన్న కోరిక ఉండరాదు. మానవుడు తన ధర్మం, తన విధి, నిర్వర్తించవలెనే కాని, దాని వలన తనకు ఏ ప్రయోజనం కలుగుతుంది అన్న చూపు ఉండటం క్రమజీవన పద్ధతి కాదు. ఈ ఆంక్ష భగవద్గీతలో ఎన్నో శ్లోకాలలో వివరించబడింది. 17వ అధ్యాయంలో 11వ శ్లోకం చూడండి. ఎలాంటి యజ్ఞం ప్రశంసనీయమైన "సాత్విక క్రియ" గా పరిగణింపబడుతుంది అంటే, అలా ఆచరించటం తన విధియని, దాని వలన ఫలితం కోసం తనకు ఆశ లేదు, అన్న ఊహ నిశ్చయంగా తన మనసులో ఉంటేనే. ఇలాంటి సాత్విక ప్రవర్తనను విపులీకరిస్తూ, మరొక శ్లోకం (20) ప్రశంసిస్తుంది. తన యీవి పొందిన వారు తనకే ప్రతిఫలం




# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN UNITED CONCORDIA Horizon MetLife Aetna CIGNA
**and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

ఈయలేని పరిస్థితిలో ఉన్నా, తానా యీవిని అనుసరించటం తన విధి అనుకొని, తగు వేళను తగు స్థలంలో తగు వ్యక్తికి ఆ బహూకరణ చేయటం సాత్విక విధానమని స్పష్టంగా విపులీకరిస్తుంది యీ శ్లోకం.

"ఆశ" అన్నది యెంత అవాంఛనీయమో తెలియజేసే శ్లోకాలు చాల ఉన్నాయి. 18వ అధ్యాయంలో 2వ శ్లోకం ఉద్ఘాటిస్తుంది. సన్యాస మనగా ఆశ ప్రేరేపించిన కర్మను విస్మరించటయే యని, త్యాగమనగా చేసిన పనుల వలని ఫలితాలు విసర్జించుటమనియే యని. ఈ ఫణితి పునరుద్ఘాటింపబడుతుంది; ఉదాహరణకు, అదే అధ్యాయంలో 6వ శ్లోకం లో: చేసే కార్యాలు, నిర్వర్తించే విధులు ఫలితముల యెడ అపేక్ష లేకుండా చేయవలెనని. ఫలితాపేక్ష లేకుండా విధి వలె సలుపు కార్య దక్షతను సాత్విక దృష్ట్యా "విసర్జన" గా పరిగణిస్తుంది 9వ శ్లోకం. 11వ శ్లోకంలో కార్యాచరణను పూర్తిగా వదలి వేయటం మనుజులకు సాధ్యం కాదుగాని, తనకు కలిగే ప్రతిఫలం వదలుకునే వ్యక్తి అది వదలివేసిన వాని లాగ పరిగణింప బడవచ్చును. చేయ వలసిన విధిని ఫలాపేక్ష లేకుండా చేయటం సాత్విక మార్గమని 23వ శ్లోకం తెలుపుతుంది. (సాత్విక మార్గం మిగత రెంటికన్న- రాజస తామసములు – ఉత్తమమైన దని అవలంబనీయమని, చెప్పనక్కఱ లేదు, అనుకుంటాను.)

క్రోధం (తేలిక మాటలలో కోపం) మానవునికి వినాశకారక మైన మనస్స్థితి. ఈ పదాన్ని కేవలం పట్టుదల అని అర్థం చేసికొనకూడదు; అలాగే దుర్మార్గ పరిస్థితుల మీద, చెడ్డతనం మీద ఒక వ్యక్తి మనసులో కలిగే తక్షణ ప్రతిస్పందన కాదు క్రోధం అన్నది. ఉదాహరణకు, యుద్ధకాలంలో శత్రువు పైన ఉరికే సమయంలో వాని యెడ తనలో కలిగే ప్రవర్తన భావం కాదు ఇక్కడ విమర్శిస్తున్న క్రోధం. సవ్యమైన తలపులకు భిన్నంగా ఉద్రేకంతో మనస్సు రెచ్చటంగా మనం అర్థం చేసికోనాలి. అలాంటి ఉద్రేకానికి ఏ కారణము లేని పరిస్థితిలో ఈ క్రోధ మనస్స్థితి మరింతగా అయుక్తమైనది. అపుడు మనసు శాంతంగా సహేతువుగా సంచరించదు, యుక్త కార్యాచరణను పొసగనీయదు. క్రోధం క్రమంగా మనసును సవ్యమైన మార్గంలో చరించకుండా దౌష్ట్యానికి త్రోవ తీస్తుంది.

లోభం అనగా పిసినితనము, ఆకాంక్ష అని శబ్దరత్నాకరము తెలియజేస్తుంది. ఈ మనస్స్థితి నాటుకొన్న వ్యక్తి తన సంపాదన అంతా తనకేనని – తానేన్నాళ్ళు ఉంటాడో భూమి మీద! – ఇతరులకు అందకుండ అది సర్వం తానె అనుభవించ వలెనని - కాదు నిజానికి, పేర్చు కొనవలెనని – ఆలోచిస్తూ ఉంటాడు. తాను ఆర్జించిన – లేక తనకు ఏ రీతినో లభ్యమైన – సంపద తన కొఱకే అని తన మనసును సంకుచిత రీతిని పేర్చి, అందిన కొలది మరింత సంపదను, వస్తుజాలమును తన స్వంతం చేసికోవాలన్న స్వార్థబుద్ధితో జీవితం గడుపుతాడు. తనకు లభ్యమైన దానిలో కొంతకొంతగా ఇతరులకు ఈయవలెనన్న విశాలదృష్టి వానికి ఉండదు. తాను ఆర్జించే ధనం కుప్పలు కుప్పలుగా పేర్చుకొని, అవి చూచి సంతోషం చెందుతూ ఉంటాడు. ఏ మాత్రమైనా విశాలమైన ఆలోచనాశక్తి ఉంటే, ఒక వ్యక్తికి అదృష్టం పండి కలిమి పొంగుతే, దాని సదుపయోగం ఏమా అన్న దృష్టి లేని లోభికి కాలక్రమాన నరకకూపంలో పడిపోయే దుస్స్థితి ఏర్పడుతుంది. ఈ సందర్భంలో, సంపాదన స్వంత – అధీనంలో ఉంచుకొని అది నిరంతరం సదుపయోగం చేయవలె నన్న ఊహ కూడ కల్గకుండా, తన పేర నున్న ఆస్తి యొక్క పరిమాణం గమనిస్తూ సంతస పడుతూ జీవనం గడిపే వాని కర్మ తుదికి ఏ తీరున ఉంటుందో ఈ శ్లోకం వివరిస్తుంది. అతడు తనకు తానే నరక ద్వారం నిర్మించుకుంటూ ఉన్నాడని. (తిరిగి ఒక షరా: నరకం ఎక్కడో ఉన్నదా అని సందేహ పడే వారు గమనించాలి, వాని బ్రదుకే దౌర్భాగ్య సాగరంలో మునిగి ఉంటుంది, తాను త్వరిత గతిని అది గమనించగల్గక పోయినా.) ఈ చర్చలో ముఖ్యమైన అంశం ఎంత ధనం సంపాదించటం సంభవిస్తుంది, అని కాదు, ఆర్జించినదంతా తనకేననుకొని జీవితం గడపటం; చాల తఱచుగా తాను కూడ అది సంపూర్ణంగా అనుభవించ కుండటం.

వ్యాసం ముగింపులో ఒక విషయం మనవి చేస్తాను. ఆర్థిక విషయాలలోను, కవితను వ్రాయటంలోను, సారస్వత విమర్శలు చేయటం లోను, జీవితం గడుపుతూ ఉన్న నాకు ఈ వ్యాసం వ్రాయటం ఎంతో సాహసము, అజ్ఞాన ఫలితము అని అనిపిస్తుంది. భగవద్గీతను చదివిన కొలది ఎన్నో శ్లోకాలు మనసుకు హత్తుకుపోతాయి, హృదయాన్ని ఊపుతాయి, విశాలమైన భావ

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

విశ్లేషణను ప్రేరేపిస్తాయి. ఈ వ్యాసం ప్రధానంగా ఒక శ్లోకం తావలంగా తీసికొని వ్రాశాను; అక్కడక్కడ కొన్ని యితర శ్లోకాలను – సమీక్షా సారస్యం కోసం – స్పృశించ వలసి వచ్చింది. కాని ప్రధాన కేంద్రీకరణ 16 వ అధ్యాయంలోని 21వ శ్లోకం మీదనే యని పాఠక మహాశేయులకు సూచిస్తున్నాను. మానవప్రవర్తనకు, దైనిక చర్యలకు సంబంధించిన ఆదేశతుల్యమయిన శ్లోక బాహుళ్యం – కేవల కృష్ణుని నోటనే వెలువడినది – తిరిగి తిరిగి చదువుతూ, ఒక దానిని మించిన భావనైశిత్యం మరొక దానిలో గమనిస్తూ, ఏదో ఒక శ్లోకం తీసికొని నాకు కల్గిన అవగాహనను బట్టి యీ వ్యాసం వ్రాశాను. భగవద్గీత వంటి ఉత్కృష్ట గ్రంధాన్ని గూర్చి వ్రాయగల శక్తి నాకు లేదని తెలిసినా, ఆసక్తి గల సదుద్దేశ్యం ఆచరణలో పెట్ట వలెనన్న అభిలాషతో ఈ వ్యాసం కూర్చాను. గీతా పండితులు నా సాహసాన్ని క్షమిస్తారని ఆశిస్తున్నాను

## మనసు విప్పి చూడు


\- రాధిక

అమెరికా వస్తే అత్తమామల గొడవ, ఆడబడుచుల రగడ ఉండదని అపోహపడి అమెరికా వచ్చాను. మావారు చాలా మంచివారు. నోట్లో నాలుక లేని మనిషి. ఆయన్ని నావైపు తిప్పుకోవడం ఏమంత కష్టం కాలేదు నాకు. ఇద్దరమూ హాయిగా వుంటున్న సమయంలో మా అత్తగారు అమెరికాలో ఉండడానికి ఆరునెలలు విజిటింగ్ విసామీద వచ్చారు. అలా వస్తూనే ఉంటారు. నామొహం మాడిపోయి నలిగిపోయింది. రాజేష్ మొహం వెలిగిపోయింది.

ఆ... ఆరు నెలలు ఎంతలో గడుస్తాయిలే అని సరిపెట్టుకున్నాను. ఆవిడ మాకు ఏ విషయంలోనూ అడ్డు వచ్చేవారు కాదు. కాని అప్పుడప్పుడు చిన్న చిన్న సలహాలు ఇవ్వడం నాకు నచ్చేది కాదు. మా అబ్బాయి స్వరూప్ కు ఈమధ్యే సంవత్సరం నిండింది. మా అత్తగారు వచ్చింది కుడా వాడి పుట్టిన రోజుకే. స్వరూప్ విషయంలో అలా స్నానం చేయించు, ఇలా ఎక్సర్ సైజ్ చేయించు అంటూ చెప్పడం, వాడికి చందమామ రావే, జాబిల్లి రావే అంటూ పాటలు పాడి వినిపించడం నాకు అసలు ఇష్టం లేదు. ఆవిడకు చెప్పలేను. మావారికతో చెప్పిద్దామంటే అమ్మ చేసినదాంట్లో, చెప్పినదాంట్లో తప్పేమిటి? అనేవారు. నాకు చాలా కోపం వచ్చేది.

ఈ విషయాలన్ని పక్కన పెడితే నాకు ఇంకాఎక్కువ కోపం వచ్చే విషయం ఏమిటంటే మేము బయటకు వెళ్ళినప్పుడు ఫ్రంట్ సీటులో మా ఆయన ప్రక్కన ఆవిడ కూర్చోవడం. నాకు మోకాళ్ళ నొప్పులు, వెనక ఇరుకుగా వుంటుంది, నీవు బాబు దగ్గర కూర్చో, నేను ముందు కూర్చుంటాను అంటూ నాకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ఆవిడ ఫ్రంట్ సీట్లో కూర్చుంటే నాకు ఒళ్ళంతా కారం పూసుకున్నంత మంటపుట్టేది. నాపై దెయ్యం పూనినంతగా మనసు ఊగిపోయేది. ఏమీ చేయలేని పరిస్థితి. వెనుక కారు సీట్లో బాబు పక్కన నోరు మూసుకోనీ ఆవిడను తిట్టుకుంటూ కుర్చునేదాన్ని. మా అత్తగారు వచ్చిన తరువాత ఆ యిట్లోను, కారులోను కూడా నా ఆధిపత్యం తగ్గిపోయిందన్న ఆలోచననన్ను నిలువనీయడం లేదు.

ఆవిడ నాసీటులో కూర్చుంటే నా ఇంద్ర పదవి పోయినట్లుగా, ఆవిడ నన్ను అవమానిస్తున్నట్లుగా అనిపించ సాగింది. అయినా పెద్దావిడ ఆ మాత్రం అర్థం చేసికోనకపోతే ఎలా, భార్యా భర్తలు ముందు సీట్లో కూర్చుంటే మహారాజు, మహారాణిలా ఉంటారని ఆవిడకు అర్థం కాదా, మోకాలి నొప్పి వంకతో కోడలి సీటు ఆక్రమించుకోవడం అన్యాయం కాదా. పోనీ ఆవిడ, తన సంసారం ఎంత చక్కగా మలచుకుందో చెబుతుంది. పైగా ఆవిడ తెలివి తక్కువది అంటే అదీకాదు. భార్య భర్తలు గొడవలు పడకుండా ఎలా వుండాలో చెబుతుంది. వాళ్ళు కార్లో ప్రయాణం చేసినప్పుడు డ్రయివింగ్ సీటులో నున్న తన భర్త నిద్రపోకుండా ఉండడానికి తానూ నిద్ర ఆపుకుంటూ ఎన్ని కబుర్లు చెప్పేదో చెబుతుంది. ఇన్ని తెలిసినావిడ నా మనస్సు ఎందుకు తెలిసుకోదో నాకు అర్థం కావడం లేదు. నాకు చిరాకు ఎక్కువై మెల్లగా ఆవిడ మీద



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

Century 21 — Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life... TO LAST A LIFETIME***

విసుక్కునేదాన్ని. రాను రాను ఆ కారు సీటు నన్ను పిచ్చిదాన్ని చేస్తుంది. ఆవిడ నా సీట్లో కూర్చుంటుందని బయటకు వెళ్ళే ప్రోగ్రాముల్ని కేన్సిల్ చేసేస్తున్నాను. ఇదేమీ తెలియని మా అత్తగారు మాములుగానే అలా బయటకు వెళ్లి వస్తే మనసుకు హాయిగా వుంటుంది కదా! పద బయలుదేరు అందరం కలిసి షాపింగ్ కి వెళదాము అంటూ నన్ను బయలుదేర దీసేది. నాకు కారు ప్రయాణం కొట్టని దెబ్బ, తిట్టని తిట్టు, పెనం మీద మాడిపోయిన అట్టు, బయటకు రాకుండా కంట్లోనే దోబూచులాడుతున్న లావాలు ఆ తల్లి కొడుకులకు అర్థం కావడం లేదు. నేను కారులో ముందు సీట్లో కూర్చుంటాను అని చెప్పడానికి నా నోట్లో పచ్చి వెలక్కాయ పడుతుంది. కక్కలేను, మింగలేను. మా అత్తగారు ఆక్రమించిన ఆ కారు ముందు సీటు నా పాలిట దుఃఖంగానూ, ఆవిడ పాలిట సుఖంగానూ తయారయింది. మా వారి మీద, పిల్లవాని మీద కుడా విసుక్కోవడం ఎక్కువయింది నాకు. నా మనసులో చెలరేగే లావాను మావారుగాని, మా అత్తగారుగాని కనిపెట్టలేక పోతున్నారు. ఇది చాలా చిన్న విషయం. నేనెందుకు అంతగా ఇరిటేట్ అవుతున్నానో ఒక్కోసారి నాకే అర్థం కావడంలేదు. ఆ కారు సీటు నాకు విడాకులు ఇచ్చిన భర్తలా, ఉద్యోగంలో నుండి తీసేసిన ఆఫీసరులా కనబడుతుంది. నేను నిస్సహాయురాలిని అని నాకు అనిపించగానే మరలా నాలో అసహనం పెల్లుబుకుతుంది. ఇంట్లో ఒక్కో సమయంలో మా అత్తగారు మావారిపై ప్రేమ చూపించినట్లు, నన్ను వేలివేస్తున్నట్లు అనిపించేది. దానితో బాధ మరి ఎక్కువయ్యేది. కొడుకుపై ప్రేమ రక్త సంబంధం, నాపై ప్రేమ రాక్షస అనుబంధం అనిపించేది. ఓ రోజు నాకు ఇష్టం లేకపోయినా మా అత్తగారి బలవంతం మీద బీచ్ కి బయలుదేరాము.యధావిధిగా ఆవిడ ముందు సీట్లో కూర్చున్నారు. నాకంట్లో కారం, ఆవిడకు తన ఆరోగ్యంపై మమకారం. నేను నా ఆలోచనలలో ఉండగా సడెన్ గా మావారు ఏక్సిడెంట్ చేశారు. కారు వెళ్లి స్తంభాన్ని గుద్దుకుంది. రాజేష్ కి చిన్నగా దెబ్బలు తగిలాయి. మా అత్తగారికి కాలు ఫ్రాక్చరయింది. వెంటనే 911కి ఫోన్ చెయ్యడం, వాళ్ళు వచ్చి మా అత్తగారిని హాస్పిటల్లో అడ్మిట్ చేయడమూ జరిగాయి.


నేను మా అత్తగారి దగ్గర హాస్పిటల్లో ఉన్నప్పుడు మా అత్తగారు “అపుర్వా! మా తాతగారు ఒక జమిందారుగారి దగ్గర పనిచేసేవారు. ఆ జమిందారుగారు తరచూ వేటకు వెళ్ళేవారు. అలా వేటకు వెళ్ళినప్పుడల్లా జమీందారుగారు ముందు నడుస్తుంటే మా తాతయ్య వెనక నడిచేవారు. దానికా జమీందారుగారు కోపం తెచ్చుకుంటే అయ్యగారూ పులి ఎప్పుడు వెనకనుండి దూకి వేటాడుతుంది. మీకు రక్షణగా నేను వెనుక నడుస్తునాను అన్నాడట. అలాగే రాజేష్ డ్రయివింగ్ లో అవకతవకలు నేను గమనించాను. ఎప్పుడైనా ఏక్సిడెంట్ అయితే అనుకొని విధంగా మీ ఇద్దరికీ దెబ్బలు తగిలితే బాబుని ఎవరు చూసుకుంటారు. అందుకే మోకాలి నొప్పి వంకతో నేను ముందు కూర్చుంటున్నాను. ఈ విషయం నీకు బాధ కలిగించిందని నాకు తెలుసు. నీవు మరోలా భావించకు ఇప్పుడు చూసావుగా నా పరిస్థితి. నేను ఇండియా వెళ్ళిన తరువాత కూడా నీవు వెనుక సీట్లోనే కుర్చోవాలిసుమా!” అన్నారు. ఇప్పుడు నా మనసులో బాధంతా పోయింది. ఆవిడవైపు కృతజ్ఞతా పూర్వకంగా చూసాను. ఇంతకాలం ఆవిడది దురాలోచన అనుకున్నాను. కాని అది దూరాలోచన.

---

“ఏయ్ ! హేండ్సప్ ! చేతులు పైకెత్తి స్ట్రైట్ గా నిలబడు, అసలు కదలొద్దు. లేకపోతే షూట్ చేసేస్తాను” రివాల్వర్ చూపిస్తూ అరిచాడు. బందిపోటు దొంగ భీమారావు. “చేతులు నొప్పిగా వున్నాయి, అస్సలు పైకెత్తలేను, ఏం చేస్తావో చేసుకో?” ఆసక్తిగా అన్నాడు రాజారావు. “నన్ను కన్ ఫ్యూజ్ చెయ్యకుండా కాస్త కోపరేట్ చెయ్యవయ్యా బాబూ! నాకసలే ఈ వృత్తి కొత్త.” అసలు సంగతి చెప్పాడు భీమారావు.

---

Please note the following corrections on Page 31, Column 2, Jul - Aug 2011 Issue: 4th line from top: ‘మోగింది’ బదులు ‘మాగింది.’ 2nd line from bottom: ‘కళ్ళవెనుక గ్రంధులు- అంటారు’ బదులు ‘కళ్ళవెనుక గ్రంధుల్ని PARATID GLANDS అంటారు. 3rd line from bottom: ‘గోధుమకప్ప’ బదులు ‘గోదురుకప్ప’. 4th line from bottom: ‘TOAD’ instead of ‘PARATIDS’


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
GEMOLOGICAL INSTITUTE OF AMERICA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# స్మిత ప్రజ్ఞత

- జొన్నలగడ్డ శ్యామల, హైదరాబాద్ (ఇండియా)

ఇల్లంతా నిశ్శబ్దం రాజ్యమేలుతోంది. సుమతికి నిద్ర రావడంలేదు. దాహంగా అనిపించింది. మంచినీళ్ళ కోసం డైనింగ్ హాల్లో ఉన్న ఫ్రిజ్ దగ్గరకు నడుస్తుండగా అటువైపుగా ఉన్న కొడుకు బెడ్ రూమ్ లో నుంచి కోడలు సునంద మాటలు వినపడసాగాయి. "ఏం ఖర్మమో, ఏమో, అంత కట్నం ఇచ్చి లక్షణంగా పెళ్ళి చేసాం. తీరా చూస్తే తిరుగుబోతు. నాలుగు రోజులకొకసారి ఇదేమో వచ్చేస్తాననంటుంది. ఇంకా చిన్నతనం వదల్లేదు. వాడికేం మగవాడు, ఏం చేసినా చెల్లుతుంది. పోయినసారి అది అలిగొచ్చి ఓ నెల రోజులు ఉన్నందుకే ఇరుగమ్మ, పొరుగమ్మ "ఏంటీ మీ స్మిత ఇంకా ఇక్కడే ఉందా? ఇన్నాళ్ళు ఉండటానికి ఒప్పుకున్నాడంటే మంచివాడే అల్లుడు" అంటూ వ్యంగ్యంగా నవ్వులు. ఎంత చదువుకుని, ఉద్యోగం చేస్తుంటే మాత్రం తెగతెంపులు చేసుకుంటే పరువు తక్కువ కాదూ? అతనేం పెళ్ళి పొమ్మనట్లేదు. అత్తమామ కూడా వెళ్ళ మనటం లేదు. పోనీ వియ్యపురాలు చెప్పినట్లు ఎన్నాళ్ళు తిరుగుతాడు, కొన్నాళ్ళు కళ్ళు మూసుకుంటే సరి. లేకపోతే చుట్టాల్లో ఏ ముఖం పెట్టుకు తిరుగుతాం. ఇంకా మనవాడికి పెళ్ళి చెయ్యాలి. ఆడపడుచు మొగుడ్ని విడిచి, పుట్టిల్లు చేరిందని తెలిస్తే ఏ సంబంధాలు ముందుకొస్తాయి? మనకేం గౌరవం దక్కుతుంది?" కోడలు ఆవేశ పడుతోంది. వాళ్ళ మాటలు వినటం కూడదని తెలిసినా స్మిత గురించిన మాటలు వినిపించడంతో ఆమెకు తెలియకుండానే అక్కడే ఆగిపోయింది. కొడుకు అందుకున్నాడు, "సరేలే, స్మితను రానీ. మెల్లిగా మాట్లాడి చూద్దాం. ఇలా అవుతుందను కున్నామా? ఏం చేస్తాం, మన ప్రాప్తం. రాగానే దానిమీద అరవకు" అన్నాడు కొడుకు." ఆ, అక్కడికి నేను గయ్యాళిని, మీరు మంచివాళ్ళు. నా బాధ ఎవరికీ పట్టదు" అంది. సుమతి చప్పుడుకాకుండా మంచినీళ్ళు తీసుకు తాగి తన గదికి చేరుకుంది. కొడుకు, కోడలు తనను ఏ విషయంలోనూ సంప్రదించరు. అసలు మాట్లాడే పనే లేదు. ఏదో లాడ్జింగ్ రూములో ఉన్నట్లు కాలక్షేపం. కొడుకు ఎప్పుడన్నా ఒకసారి పలకరించినా, అంతలోనే కోడలు దూసుకొచ్చి, ఏదో ఒక ములుకు మాట విసిరి వాడ్ని అక్కడ నుంచి వెళ్ళేలా చేస్తుంది. పాపం స్మిత, పోయిన సారి స్మిత వచ్చి ఓ నెల ఉన్నమాట నిజమే. తనతో అల్లుడు ఏదో ట్రైనింగ్ కెళ్ళాడని చెప్పారు. అసలు సంగతి ఇదన్నమాట. ఈ సమాజంలో అమ్మకుగాని, అత్తకుగాని కావలసింది కుటుంబం పైకి బాగా కనపడటమే. లోపల ఎంత కుళ్ళి పోయినా సరే. అందులో అసలు బాధ వారిది కాదు. కాస్తోకూస్తో బాధ ఉన్నా వారు కోరుకునే గౌరవం ముందు అది లెక్కలోకి రాదు. హు. తన జీవితమూ అంతేగా అనుకుంటుండగా, మనసు గతంలోకి జారుకుంది.........

మూడేళ్ళ వయసప్పుడే తండ్రిని పోగొట్టుకుంది తను. అమ్మమ్మ దగ్గరే అమ్మ తలదాచుకుంది. తాతయ్య బతికున్నంత వరకు తమకు బాగానే జరిగిపోయింది. తండ్రి లేని పిల్లనని ప్రత్యేక ప్రేమతో చూసేవాళ్ళు. తాతయ్య పోవటంతో ఇంట్లో పరిస్థితులు మారిపోయాయి. అమ్మ, తను వాళ్లకు అదనపు భారమన్న భావన మాటల్లో, చేతల్లో తరచు వినిపించేది, కనిపించేది. నైన్త్ ఫామ్ లో ఉండగా తను వ్యక్తురాలైంది. దాంతో అందరికీ తన మీద ఆలోచన మళ్ళింది. అప్పటివరకు తనను చిన్నపిల్లగా చూసిన వాళ్ళంతా, హటాత్తుగా తనేదో పెద్ద పిల్లయినట్లుగా చూడసాగారు. "ఇంక చదువెందుకు, గంతకు తగ్గ బొంత ఏదో ఒక సంబంధం చూసి పెళ్ళి చేసేస్తే బాధ్యత తీరిపోతుంది. ఎంత చదివించినా పెళ్ళి చెయ్యక తప్పదు. పైగా దానికన్నా ఎక్కువ చదివిన వాడ్ని తేవాల్సి వస్తుంది" అంటూ లాభ నష్టాల సమీక్షలు చేసి సంబంధాలు చూడసాగారు. స్కూలికి వెళ్లొద్దన్నారు. ఆ రోజుల్లో ఆ పల్లెటూళ్ళో ఆడపిల్లల చదువు అంతంతమాత్రంగానే ఉండటంతో ఇంట్లో వాళ్ళ మాటకు ఎదురు చెప్పే వారెవరూ లేకపోయారు. మేనమామ వరసయ్యే చుట్టాలబ్బాయి సుబ్బారావు వచ్చి పెళ్ళి చూపులు చూసాడు. ఆ రోజుల్లో గవర్నమెంటు ఉద్యోగం అంటే గొప్ప. అతనికి గవర్నమెంటు ఉద్యోగం ఉంది. తనకన్నా ఎర్రగా ఉంటాడు. ఇంకేం బ్రహ్మాండమైన సంబంధమని తీర్మానించేసి,

అతనికిచ్చి పెళ్ళిచేశారు. పల్లెటూళ్ళో పెద్దగా సరదాగా తిరగడం అదీ ఉండేది కాదేమో పెళ్లయ్యాక పట్నం వెళ్లటం, సుబ్బారావు తరచు సినిమాలకు, షికార్లకు తీసుకెళ్లటం గొప్పగా అనిపించింది తనకు. పెళ్ళైన మూడునెల్లకే నెల తప్పింది. అది మొదలు వరస కాన్పులే. మూడోసారి పురిటికి పుట్టింటికి వెళ్ళింది. ఆయన దగ్గర్నుంచి పెద్దగా ఉత్తరాలు రాలేదు. మనిషీ రాలేదు. చివరకు లాభం లేదని అమ్మే ఉత్తరం రాయిస్తే, రైలేక్కించండి నేను స్టేషన్ కెళ్ళి రిసీవ్ చేసుకుంటాను అని జవాబు రాసాడు. అనేకానేక ఆలోచనలతో పిల్లల్ని తీసుకుని రైలెక్కింది తను. స్టేషన్ కు వచ్చాడాయన. కానీ చూపు తప్పించి మాట్లాడుతున్నాడు. ఏం అర్థంకాలేదు. కారణం ఇంటికెళ్ళాక అర్థమైంది. ఇంట్లో మరో స్త్రీ. కోపం కట్టలు తెంచుకుంది. ఏమండీ "అరుస్తూ వెనుదిరిగింది. అతనుంటేగా. అక్కడినుంచి ఎప్పుడో జారుకున్నాడు. ఆమెను నోటికొచ్చినట్లు తిట్టింది. ఆమె చాలా శాంతంగా "అక్కా ఆయనకు పెళ్ళైనట్లు నాకు ముందు తెలియదు. నీ బాధ నాకు తెలుసు. తప్పక తాళి కట్టించుకున్నా" అంటూ కళ్ళు దించుకుంది.

ఆమె గర్భవతని అర్థ మైంది. ఆమె వండి పెట్టిందే కానీ సుమతికి తినబుద్ధి కాలేదు. సుబ్బారావు వస్తే ఏకి పారేయాలనుకుంది. ఏ రాత్రికో ఇల్లు చేరాడు. "చెప్పకుండా జారుకున్నారేం, మీ బండారం బయటపడే సమయమొచ్చిందనా?" ఇంకా ఏదో అనబోయింది.

సుబ్బారావు అందుకున్నాడు "నాకేమన్నా భయమా, పనుండి వెళ్ళాను గాని. నువ్వు ఒట్టి పిచ్చి మొద్దువి. ఇప్పుడు నీకు తక్కువైందని గోలపెడుతున్నావు. నువ్వేమన్నా పెట్టాలా పోయ్యాలా అదే సంపాదిస్తోంది. ఆ జీతం మనకే ఇస్తుంది. నువ్వింట్లో పిల్లల్ని చూసుకుంటే చాలు. రభస చేస్తే నీకే నష్టం. నన్ను కాదని ఎక్కడికి పోతావు, పుట్టింట మడిమాణిక్యాలు ఉన్నాయనా" అన్నాడు ధీమాగా. తప్పు చేసిన భావనే లేని అతడ్ని ఏమని ఏం ప్రయోజనం. అప్పడాలు, వడియాలు పెట్టి తన కడుపు నింపుకుంటోన్న తల్లి గుర్తొచ్చింది. తనను నాలుగు నెలలు భరించి, పురుడు పోసి పంపటానికే ఎంతో అవస్థ పడింది. ఇప్పుడు ఈ ముగ్గురు పిల్లల్ని వేసుకుని ఆమె దగ్గరకు ఏం వెళ్తాననుకుంది. సవితిగా వచ్చిన లలిత కూడా తన పట్ల గౌరవంతో ఉండటంతో తను సమాధానపడిపోయింది. అయినా ఊరుకోలేక తల్లికి ఉత్తరంలో తన గోడు వెళ్ళబోసుకుంది. అందుకు తల్లి - "నిన్ను బాగా చూసుకుంటున్నంత వరకు నువ్వు మామూలుగానే సర్దుకుపో. పిల్లల ముఖం చూసయినా నువ్వు అక్కడే ఉండాలి. కాదని వచ్చి ఈ సంఘంలో బతకటం చాలా కష్టం. పైగా ముగ్గురు పిల్లల్ని సాకాలి. ఇప్పుడు నీకేం ఉద్యోగాలొచ్చి నీముందు వాల్తాయి? మీ నాన్న లేక నేనెట్లాగూ ఒంటరి పక్షినయ్యాను. మొగుడనేవాడు ఉండీ నీ అంతట నువ్వు బంధం తెంపుకోవడం ఎందుకు? అతను నిన్నేం పొమ్మ న్లేదుగా. అది కొంతవరకు నయం. నీ మంచే నీకు రక్ష" అది చదువుకుని తను నిర్వేదంగా నవ్వుకుంది. అది తను ఊహించిందే. అయినా ఏదో బాధ. చెప్పటం తేలికే. దేన్నయినా పంచుకోవచ్చు కానీ భర్తను మరొకరితో పంచుకోవడం దుస్సహమే.

వాళ్ళిద్దరూ స్కూటర్ ఎక్కి ఆఫీసు కెళ్ళడం, కలిసి సరదాగా నవ్వుతూ మాట్లాడుకోవడం, ఆయన ఆమెతో సరసా లాడడం, తననేది ఉందని కూడా పట్టించుకోకుండా గదిలో కెళ్ళి బోల్ట్ పెట్టేసుకుని ఆమెతో కులకటం......అవన్నీ భరించటానికి ఎంత సహనం కావాలో, మనసులో ఎంత చిత్రవధ అనుభవించాలో ఇతరులకేం తెలుస్తుంది?

చుట్టుపక్కలందరూ ఇద్దరు పెళ్లాల ముద్దుల మొగుడనీ, పెద్దపెళ్ళాం, చిన్న పెళ్ళాం అని రకరకాలుగా తనకు వినిపించే లాగే అంటుండే వాళ్ళు. పేరంటాలకు పిలిచినప్పుడు తనో టాపిక్ అయ్యేది. పాపం ఎలా భరిస్తావో. ఆమెతోనేనా, నీతో కూడా ఉంటాడా? సవితి పిల్లాడ్ని కూడా పెంచుతున్నావంటే నువ్వు నిజంగా సుమతివే. చక్కగా వండిపెడుతున్నావు, పిల్లవాడ్ని చూస్తున్నావు, తనకేం, టింగురంగా అని వన్నెచిన్నెల చీరలు కట్టి, స్కూటరెక్కి పోతుంది.... ఇలా ఏవేవో. లలితను ఆడిపోసుకుంటే తను సంతోషిస్తానని, ఆమె గురించి ఇంకా ఏవైనా చెపుతానని వాళ్ళ ఆలోచన. తను ఏం మాట్లాడక పోవడం చూసి, అయినా నీకు లేని నొప్పి మాకెందుకులేమ్మా, ఏదో ఊరుకోలేక అంటూ సాగదీసేవారు. మళ్ళీ లలిత కనిపిస్తే వాళ్ళేం మాట్లాడేది కూడా తనకు తెలుసు.....ఇంత సంపాదిస్తున్నావు, నీకేం ఖర్మ,

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

నీకున్నది ఒక్క నలుసు. వాళ్ళు నలుగురు. నీ సంపాదన దోచుకుంటున్నారు. అయినా ఇంత చదువుకుని కలిసి ఉండటానికి ఎలా ఒప్పుకున్నావ్, దర్జాగా వేరే ఇల్లు తీసుకోక.... అనటం తన చెవుల్లో పడింది కూడా. లోకం నోటికి రెండు వైపులా పదునే. ఏమిటో తన జీవితం అలా గడిచిపోయింది. హార్ట్ అటాక్ వచ్చి ఆయన పోవడం, లలిత తన కొడుకు దగ్గరికి అమెరికా వెళ్లడం, తనిక్కడ మహేష్ దగ్గర ఉండటం. స్మిత వస్తే అసలు సంగతేమిటో నెమ్మదిగా కనుక్కోవాలి" అనుకుంది. ఆలోచనలతో అలసిపోయిందేమో నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయింది.

ఆరోజు స్మిత రానే వచ్చింది. కళ తప్పిన ముఖం ఆమె మానసిక సంఘర్షణను చెప్పకనే చెపుతోంది. కొడుకు, కోడలు తనెదురుగా మామూలు కుశల ప్రశ్నలు వేశారు. "బాగున్నావా బామ్మా" అన్న స్మిత ప్రశ్నకు, "ఆవిడేందుకు బాగుండదు, పద, పద స్నానంచేసిరా, ఎప్పుడనగా తిన్నావో, ఏమో" స్మితను అక్కడ్నుంచి తరిమినంత పనిచేసింది కోడలు.

మర్నాడు హటాత్తుగా సునంద వాళ్ళ నాన్నగారికి బాగాలేదని, ఆసుపత్రిలో చేర్చారని ఫోన్ రావడంతో సునంద వున్నపాటున ప్రయాణమైంది. కొడుకు ఆఫీసుకెళ్ళాక స్మిత, సుమతి మిగిలారింట్లో.

" స్మితా! కొద్దిగా కాఫీ ఇస్తావా అమ్మా" అడిగింది సుమతి.

"అలాగే బామ్మా" అంటూ ఐదు నిమిషాల్లో పట్టుకొచ్చింది.

కాఫీ రుచి చూసి "నీ చేతి కాఫీ చాలా బాగుంది స్మితా" మెచ్చుకుంది మనవరాలిని.

"థాంక్యూ బామ్మా, నువ్విలా అంటున్నావు కానీ మా ఆయనైతే దరిద్రంగా ఉందంటాడు" చప్పున అని నాలిక్కరుచుకుంది.

"ఏం స్మితా నాతో చెప్పినందుకు నాలిక్కరుచు కుంటున్నావా, నేనేమీ పరాయిదాన్ని కాదుగా, మీ నాన్నకు అమ్మను. మీ అమ్మ, నాన్నకూడా నీగురించి నాకేమి చెప్పరు. చూచాయగా గ్రహించి చాలా బాధపడ్డాను. అసలు విషయమేమిటో నాకు చెప్పవూ, నాకు తోచిన సలహా చెపుతాను తల్లీ" అంది లాలనగా. ఆత్మీయమైన ఆ మాటలకు స్మిత ఇంక ఆగలేక పోయింది. "ఏం చెప్పను బామ్మా! పెళ్ళయిన మర్నాడే ఆయన 'నాకు తిరిగే అలవాటుంది. నా అలవాట్లు ఎప్పుడు మానుకోగలనో నాకు తెలియదు. అసలు మానతానో, లేదో కూడా -- ఆ విషయంలో నన్ను విసిగించకుండా ఉండటం నీకు మంచిది' అని చెప్పాడు. ఏం చేయను, అమ్మ ఉందికదాని చెప్పుకుంటే 'అంతా అయ్యాక ఏం చేస్తాం, అయినా ఈ రోజుల్లో తిరగని కుర్రాళ్ళెవరు? పైగా ఆ విషయం అతనే చెపుతున్నాడు కదా, నువ్వయితే మంచిగా ఉండు. నీ అదృష్టం బాగుంటే అతను అలవాట్లు మానుకుంటాడు. నువ్వు మాత్రం తొందరపడకు. అతనికి ఎలా ఉంటే ఇష్టమో గ్రహించి ఆ ప్రకారం నడుచుకో. మొగుడ్ని కొంగున ముడేసుకునే తెలివితేటలు నేర్చుకో' అంది."

"సాటి ఆడదేకదాని అత్తగారితో ప్రస్తావిస్తే 'ఇదేమన్నా కొత్త సంగతా. మేము చెప్పి చూసాం. నీతులు చెపితే ఇంట్లోంచే వెళ్ళి పోతానన్నాడు. నీకెందుకు గమ్మునుండు. ఎన్నాళ్ళు తిరుగుతాడో చూద్దాం. పెళ్ళైతే ఇంటిపట్టునే ఉంటాడేమోనని పెళ్ళి చేసాం. ఏం లాభం లేకపోయింది. ఇక్కడ నీకేం తక్కువైంది. తినడానికి తిండి ఉంది. ఉండటానికి లంకంత ఇల్లుంది. ఎట్లాగు ఉద్యోగం చేస్తున్నావు, పొద్దుపోదని బాధలేదు' అంది. ఇంకేం చేయను, ఆయన ప్రవర్తన నిజంగా దినదిన గండమే. రాత్రిళ్ళు బ్లూఫిల్మ్ లు చూస్తూ కూర్చుంటాడు. అతను లేచి నిద్రపోనంత వరకు నేనూ పడుకోకూడదు. లేదంటే వాయింపే. సీరియస్ గా ఉన్నప్పుడు సీరియస్ గా ఉండాలి. నవ్వినప్పుడు నవ్వాలి. అతను తిరుగుబోతని తెలిసినా ఎప్పటికప్పుడు ఏ కొత్త విషయమో తెలిసినప్పుడు బాధపడకుండా ఉండలేకపోతున్నాను. నేను నిలదీస్తే ఇంట్లో యుద్ధం, నేను మాట్లాడటం మానేయటం, మళ్ళీ ఏదో సందర్భంలో రాజీ పడటం మామూలయింది. మొన్నటికి మొన్న ఊరికెనే అతని సెల్ తీసాను. చూస్తే వేరే అమ్మాయిలతో సిగ్గులేకుండా దిగిన ఫోటోలు... స్మిత గొంతులో సిగ్గు, దుఃఖం, అవమానం అన్నీ కలగలిసాయి. మనసు మండిపోయి ఏమిటిదని నిలదీసాను. అంతే నా ఇష్టమంటూ నా చెంప చెళ్ళుమనిపించాడు. ఎప్పుడూ అమ్మ, నాన్న నామీద ఒక్కసారి కూడా చేయిచేసుకోలేదు. అలాంటిది.. శారీరకగాయం కన్నా మానసికగాయం ఎంత బలమైందో స్మిత గొంతులో తెలుస్తోంది. అత్తగారు పరుగున వచ్చి 'అసలు వాడి సెల్ ఎవరు చూడమ

న్నారే నిన్ను' అంటూ నా నెత్తిన మొట్టింది. తప్పు తన కొడుకుదయినా తనేం చేయలేకపోయినా, కనీసం మాటమాత్రం సానుభూతి కూడా నాకు చూపకపోగా ఇంకా నామీదే దండయాత్ర.. నామీద ఏదో హక్కున్నట్లు మొట్టటం కూడా. ఇంక నాకు పిచ్చి ఆవేశం వచ్చింది. ఆ ఫోటోలోని అమ్మాయినే కడిగేయాలి అనుకొని, ఫోన్ నెంబర్ చూసి, నా సెల్ నుంచే ఫోన్ చేసి నోటికొచ్చినట్లు తిట్టాను. అంతే. అతనొచ్చి నా సెల్ లాక్కుని, సిమ్ ముక్కలు చేసి సెల్ పగలగొట్టాడు. ఇంక నాకు విరక్తి వచ్చింది. ఎందుకు నేనక్కడ పడి ఉండటం. ఎవరికోసం? మారే ప్రయత్నం కొంచెం కూడా చేయని ఆ మనిషికోసం నేను నిరీక్షించటంలో అర్థం ఏముంది? అందుకే అమ్మా వాళ్లకు ఇంక వచ్చేస్తానని చెప్పా" ఆగింది స్మిత. "ఇంత బాధను దిగమింగుతూ ఇన్నాళ్ళు ఎలా ఉన్నావమ్మా. నీకు చదువుంది, ఉద్యోగం ఉంది. విడాకులిచ్చేసి కొత్త జీవితం మొదలుపెట్టు. పెళ్ళే జీవితం కాదు. పెళ్ళి జీవితంలో ఓ భాగం మాత్రమే. నీ అభిరుచికి అనుగుణంగా బతుకు. అన్నివిధాలా మంచి వ్యక్తి తారసపడితే మళ్ళీ పెళ్ళి గురించి ఆలోచించుకోవచ్చు. ముందు ఆ గృహహింస నుంచి, మానసిక చిత్రవధ నుంచి బయటపడు" చెప్పింది సుమతి. స్మిత ఆశ్చర్యపోయింది. బామ్మ పాతకాలపు మనిషనుకుంది. కానీ అమ్మ కన్న ఎంతో మెరుగ్గా ఆలోచించింది, అమ్మ ఇవ్వని ధైర్యాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నాలుగు మాటల్లో ఇచ్చేసింది. "బామ్మా! కనీసం నువ్వయినా నా మనసును అర్థం చేసుకున్నావు, నీకు థాంక్స్ చెప్పాలి. మరి అమ్మ, నాన్నతో మాట్లాడేటప్పుడు నా తరపున మాట్లాడుతావా" అడిగింది స్మిత. "తప్పకుండా. ముందు మీ నాన్నతో మాట్లాడుతా. నువ్వింక లేచి ఫ్రెష్ అవ్వు. ఆ పీడకలలాంటి జీవితం గురించి మరిచిపో" చెప్పింది సుమతి. ఆ రాత్రి కొడుకుతో స్మిత విషయం ప్రస్తావించింది. మహేష్ "సునంద అక్కడుంటేనే గౌరవమంటోంది......" నాన్నాడు. "మహేష్! నీకు నీ బాల్యం గుర్తుందా. నేను ఎంత బాధపడేదాన్నో నీకు బాగానే అర్థమయ్యేది. 'పెద్దయ్యాక నువ్వు నా దగ్గరే ఉందూగాని' అని నా కళ్ళు తుడిచినప్పుడు నాకు ఎంతో ఓదార్పుగా ఉండేది. ఒక్కసారి గతం గుర్తుచేసుకుంటే స్మిత బాధ కూడా నీకు అర్థమవుతుంది" అంది సుమతి.

మహేష్ కు గతం కళ్ళముందు కదలాడింది. బయట అందరూ మీనాన్నే ఇద్దర్ని కట్టుకుంటే నువ్వేంట్రా అమ్మాయిల వైపే చూడవు? కృష్ణయ్యకు రామయ్య పుట్టాడురోయ్. అవున్రా మీ ఇంట్లో గొడవలేం ఉండవా? అంటూ రకరకాల ప్రశ్నలు. నిస్తేజంగా ఎప్పుడు చూసినా పనిలో మునిగితేలే అమ్మ....చాలా బాధనపించేది. పిన్ని మీద అంతులేని కోపం వచ్చేది. కానీ ఆమె ఆదరణగా పలకరించగానే తన గొంతు మూసుకుపోయేది. నిజమే. స్మిత జీవితాన్ని అలా నరకంలోకి తోయటం తప్పు, తప్పు...అంతరాత్మ హెచ్చరించింది. "అమ్మా! ఈ విషయంలో సునందతో గట్టిగానే మాట్లాడుతా. అయినా స్మిత చిన్నపిల్ల కాదుగా. అది విడిపోవాలని నిర్ణయించుకుంటే నేను అడ్డుచెప్పను" అన్నాడు. "థాంక్యూ డేడీ" ఒక్క ఉదుటున లోపలికి వచ్చింది స్మిత. మహేష్ ఆశ్చర్యపోయాడు. "అవును డేడీ.......మీ మాటలన్నీ విన్నాను. ఆ జీవితం నాకొద్దు. అమ్మ ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా సరే. కృత్రిమ సమాజ గౌరవం కోసం నేనా నరకంలో పడి ఉండలేను. నా బాధనర్థంచేసుకున్న బామ్మనే నా వెంట తీసుకెళతా. వేరే ఇల్లు చూసుకుంటా" గబగబా అంది స్మిత. స్మిత వదనంలో కొత్త కాంతి, ఆత్మవిశ్వాసం తొంగి చూసాయి. ఆమె వైపు సుమతి, మహేష్ సంభ్రమంగా చూస్తుండిపోయారు.

---

**సహకారం**

**వెల్లంకి వెంకట సత్యనారాయణ రావు**

పరస్పరం ఉభయుల మధ్య ఉండాలెంతో సహకారం
సహకరించనిదే బ్రతుకే శూన్యం మన మధ్యేందుకు దూరం
చేతులు రెండూ కలవకపోతే మ్రోగేదేలా చప్పట్లు
కన్నులు కన్నులు కలిస్తేనేగా మనసున మల్లెలు పూసేది

చేతులకున్న ఐదు వేళ్ళకూ ఉంటుందెంతో సహకారం
ముద్దను చేసీ అందిస్తేనే నోరు గుటుక్కున మ్రింగేదీ
కాలికి గ్రుచ్చిన ముల్లును చూస్తూ కూర్చుంటాయా చేతులు
కంటికి నీరూ వచ్చిందంటే తుడిచేదేవరూ చేతులు కావా

మాటలు పలికే నోటికన్నా సాయం చేసే చేతులు మిన్న
ఆ చేతులు ముడిచీ కూర్చుని ఉంటె జరిగేదంతా సున్నా
నింగికి నేలా, నేలకి నీరూ, నీటికి అగ్నీ అగ్నికి గాలీ
సహకరించుకుంటేనే సౌభాగ్యం వికటిస్తేనే ప్రళయం
క్షేమంగా గమ్యం చేరాలంటే డ్రైవరు దక్షుడు కావాలి
ఇంజను, ఆయిలు, టయిర్లూ గాలీ, స్క్రూలూ నట్లూ సరిగా ఉండీ
రోడ్లూ ట్రాఫ్ఫిక్ సహకరించాలి, వాతావరణం అనుకూలించీ
కాలం ఖర్మం కలిసి రావాలి అప్పుడు గమ్యం చేరేది

గురువులు చెప్పిన పాఠం వింటూ శ్రద్ధగా చదువుకోవాలి
అర్ధమవ్వాలి, జ్ఞాప్తికుండాలి, చదివిన ప్రశ్నలు రావాలి
చేయీ పెన్నూ బల్లా పేపర్ ఒకదానికొకటి సహకరించాలి
మనసు బాగుండాలి పరీక్ష వ్రాయాలి అప్పుడు కాదా పాసయ్యేది
సహకరించని గుర్రానికెలా చెరువున నీటిని త్రాగిస్తాము
పిల్లల మధ్యా పెద్దల మధ్యా సఖ్యత ఎంతో ఉండాలి
మూతి ముడుచుకుని కూర్చున్నారంటే ఎవరేమ్చేస్తారెవరైనా
పంతం పట్టూ సడలాలి, సహకరించుకుని సాగాలి.

**మా తెలుగు కవితకు**

**వేదుల బాలకృష్ణ మూర్తి**

మా తెలుగు కవితకు మల్లె పూదండ
మా పద్యకవితకు మంగళారతులు
కడుపులో బంగారు
కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు
దొరలించు మా కవిత
గలగలా పద్యాలు చదువుతూ ఉంటేను
చకచకా పదములు పలుకుతుంటేను
తలపులో శ్రుతి లయలు పలకరిస్తాయి
భావాల చెలిమితో పరిమళిస్తాయి
ఆదికవి నన్నయ్య ఆదరించిన కవిత
కృష్ణరాయల కవిత
భువనవిజయము కవిత
తిక్కన్న కందముల తేనేసోనల కవిత
విశ్వనాధ కవీంద్రు విశ్వవీధి కవిత
నిత్యమై నిఖిలమై నిలిచి యుండె దాక
పోతన్న మందార మకరంద మధురిమలు
కనకాభిషేకాల శ్రీనాధు సీసములు
అల్లసాని కవిత మొల్లమాంబ కవిత
ముక్కుతిమ్మన కవిత ముద్దుపల్కుల కవిత
మా చెవుల రింగుమని మారు మ్రోగేదాక
నీ కవితలే చదువుతా! నీ పద్యములే పాడుతా!
జై తెనుగు కవితా ! జై పద్య కవితా !
**(శ్రీ శంకరంబాడి సుందరాచారి గారికి కి కృతజ్ఞతలతో )**






# TELUGU FINE ARTS SOCIETY

## Elections for the Board of Trustees for the Term April 2012 - March 2014

Nominations are called for the 9 positions of the Board of Trustees of TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey, for the term – **April 2012 - March 2014.** The Board of trustees are the custodians of TFAS.

The election process for the Board of Trustees involves two phases:
Phase 1: Election of Board of Trustees for 9 positions by the General Body.

Phase 2: Election of the various positions shown below by the 9 Trustees elected in Phase 1.

1. Trustee – President
2. Trustee - Vice President
3. Trustee - Secretary
4. Trustee - Treasurer
5. Trustee - Membership Services
6. Trustee – Annual Events
7. Trustee - Community Services
8. Trustee – IT Services
9. Trustee - Youth Services

o The Nominating Committee will conduct both phases of the election process.

*Requirements and qualifications:*

- Any member with Two years of membership in good standing as of November 1, 2011.
- Willingness to work for the good of TFAS
- The supporters (those who nominate and those who second) must also be members of good standing as of November 1, 2011.
- The supporters should be unique to each candidate and should not have acted in any supporting role for other candidates.
- A person cannot be a candidate and also a supporter for other candidates.
- All fields of the Nomination are mandatory except Email.
- Please provide email ID, if available (Optional).

**Mail Nominations by January 9, 2012 to:** The Chairman-Nominating Committee: Dr. Rama Krishna Seethala, 17 W Kincaid Dr Princeton Junction, NJ 08550-3030 . Email: rseethala@gmail.com

**Nominating Committee:** Dr. Ramakrishna Seethala, Chair; Mr. Murty Bhavaraju; Mr. Rohini Kumar Vemula

**Timeline:**
Dec 5, 2011: Secretary to mail eligible members list to Chairman-Nominating Committee.

**January 9, 2012: Nominations due.**

January 16, 2012 Last date for withdrawal.
January 27, 2012 Mail ballots to members in good standing at least SIX MONTHS as of November 1, 2011 if elections are needed.
February 11, 2012: Return ballots.
March 3, 2012: Announce election results.
March 14, 2012: Election of Office bearers.
April 2012: New Trustees take charge at the Ugadi function conducted by the Outgoing Trustees.

**TELUGU FINE ARTS SOCIETY (TFAS), New Jersey**

**CANDIDATE NOMINATION FORM FOR BOARD OF TRUSTEES**

**FOR THE TERM APRIL 2012 - MARCH 2014**

Please type or print the information:

| | | |
|---|---|---|
| **Name of the Nominee** | Last Name | First Name |
| Address: | | |
| | | |
| | | |
| Telephone & E-mail | | |
| **Nominated by:** | Last Name | First Name |
| Address: | | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2011 | |
| Telephone & E-mail | | |
| Signature & Date: | | |
| | | |
| **Seconded by:** | Last Name | First Name |
| Address: | | |
| | I have been a member in good standing for 2 years as of November 1, 2011 | |
| Telephone& E-mail | | |
| Signature & Date: | | |

**I accept the nomination to the TFAS Trustee position. I have been a member in good standing for at least TWO YEARS by November 1, 2011.**

**Signature & Date of the Nominee:**

**Mail Nominations by January 9, 2012 to the Chairman-Nominating Committee,**
**Dr. Rama Krishna Seethala, 17 W. Kincaid Dr, Princeton Junction, NJ 08550-3030.**
email: rseethala@gmail.com

**Nominating Committee:**

Dr.Ramakrishna Seethala, Murty Bhavaraju, Rohini Kumar Vemula

**Timeline:**

December 5, 2011: Secretary to mail eligible members list to Chairman-Nominating Committee.

**January 9, 2012: Nominations due**

January 16, 2012: Last date for withdrawal

January 27, 2012: Mail ballots to members in good standing at least SIX MONTHS as of November 1, 2011 if elections are needed.

February 11, 2012: Return ballots.

March 3, 2012: Announce election results

March 14, 2012: Election of Office bearers

April 2012: New Trustees take charge at the UGADI function conducted by the Outgoing Trustees.

## అక్షరం పరమం పదం

**-- నిడదవోలు మాలతి**

అక్షరం అంటే క్షరము కానిది అని అర్థంట. అంటే శాశ్వతంగా వుండిపోయేదని, దానికి ఏనాటికీ చెరుపూ, మరుపూ వుండవనీనుట. యస్సెల్సీ డింకీ కొట్టింతరవాత, సెప్టెంబరులో అయిందనిపించుకుని మరుసటేడు కాలేజీలో చేరేవరకూ మాఅమ్మ వెనక తచ్చాడుతూ నేను నేర్చుకున్న పాఠాలు చాలా వున్నాయి. వాటిల్లోముఖ్యంగా చెప్పుకోదగ్గది కూరగాయలమ్మి సంద్రాలుదగ్గర నేర్చుకున్నవి. ప్రతిరోజూ తెల్లార్తూనే నవనవలాడే వంకాయలూ, నూగు నూగు నేత బెండకాయలూ, గోరాస్తే కమిలిపోతాయమ్మాలాటి హెచ్చరికలతో ఆనపకాయలూ నిండినతట్టతో ముంగిట్లోకొచ్చి, హావభావాల్తో రసవత్తరంగా, సంద్రాలు వినిపించిన కథలు. నేను స్కూల్లో నేర్చుకున్ననీతులకన్నా స్థిరస్థాయిగా నా ఎదలో పాదుకుపోయినవి ఆ సంద్రాలు సుభాషితాలే.

'ఏటుండిపోతాత్తల్లీ'అంటూ మొదలెట్టి, తాను కిరస్తానీ పాదరీమాటల్నమ్మి ఆళ్లలో కలిసిపోయి, అక్కడ వాళ్లు ఒరగబెట్టిందేం లేదని తెలుసుకుని, తిరిగొచ్చి, అత్తమ్మచేత మొహంవాచేలా చీవాట్లు తిని, పోసపొమ్మనుకుని, అందిన బస్సెక్కేసి, సింవాచెలంసివార్ల టీకొట్టు జీరుసాయిబుపంచన చేరి పొద్దు పుచ్చుకుంటున్న వైనం నాకు ఏరోజుకారోజు కొత్తే. సంద్రాలు జాలారాళ్లింట పుట్టింది. "చేపలమ్ము కోకుండా, కూరలమ్ముకుంటున్నావేమిటి" అనడిగానోరోజు. దానికంత పనస చదివింది ఈదురుగాలిలో పూలతీవెలా వూగిపోతూ.

"అదేనమ్మగారూ, పిదపకాలం పిదపబుద్ధులు. మావోడొట్టుకొచ్చిన సేపలమ్ముకొని, కమ్మంగ వొండి ఆడికింతెట్టి నానింత కతికి మారాజుల్లా బతికినోల్లం. నలుగురు బిడ్డల్ని కంటి. ఆ దొరబాబొచ్చి వూదరెట్టేసినాడూ, "మిమ్ముల్ని ఈపెద్దిల్లోల్లు సరింగ సూసుకోట్నేదూ, మీరూ మడుసులే గంద, మీకైన ఆరికైన గిల్లితే రగతంవే గంద కారత్తది, ఆల్లకేం పాలు గారవు గంద, మీరూ ఆల్లూ అందురూ సమానంవే గంద, మిమ్ముల్నేల ముంగిట్లోకి రానీరూ" అంటా. ఆమీన "కిరస్తవంవుచ్చీసుకో, మేంవణ్ణంఎడతం, గుడ్డలెడతం, మాఇల్ల మాసరిసమంగ కూసోనెట్టుకుంటం," అంట వూ౯ ఊదరెట్టేసినాడు. మాం గుబగుబలాడిపోయ్నం. నామగోడు సేన్రాను పొమ్మన్నడు. మాఅత్తమ్మ ను పోతే పో, పోరగాల్లని తీసికెల్తానికీల్లేదంది. ఆడివాక్కుల్నమ్మి నాను పోతిని. తీరా సేస్తే ఏటుందక్కట మాత్తరం. మీఇల్ల మీ ఇల్ల సేసుకునే దాసీకంవే ఆడికీ సెయ్యనంవయిందంతే. ఏరాయయైతేసేం పల్లూడకుంతానికని…"

నాకు సంద్రాలు మాటలు సగం అర్థం అయేయి, సగం కాలేదు. ఆ వాగ్ధార చూస్తే మటుకు, "ఏటల్లో చదువుకున్నావు, చెప్పు, నేనూ అక్కడే చదూకుంటాన"న బుద్ధేసేది నాకు. "నాస్సెపతన్న యినుకో. నివ్వు సాచ్చాత్తు మాలచ్చి అస్మంటి ఆతల్లికి బుట్టేవు నివ్వు. ఆయమ్మని మార్సెస్కోగలవా. సేవు. మీయమ్మే మీయమ్మ. మరేయమ్మా మీయమ్మ గానేదు. అసుమంటిదే మతఃవూని. ఎక్కన్నో ఏదో వున్నాదని పరువులెత్తితే ఏటున్నది, ఏంనేదు, దిబ్బ. ఉన్నదాన్లనే సుకం సేసుకోవాల. అద్దదీ నిజంవైన తెలివి. నివు గొప్ప సదూలు సదూకుంతన్నవు. ఇమానంలో ఏలండనో వమిరికవో ఎల్పోతవు కడుపు సేతట్టుకుని." నాకు నవ్వొచ్చింది కాని కడుపు సేతట్టుకుని అన్నమాటతో కాస్త ప్రాణం చివుక్కుమంది.

"ఎలా తెలుసు?" అన్నాను.

"అదంతా నాకెరికే. నాకన్నీ తెలస్తయ్ బుల్లెమ్మా. ఈతట్ట సెల్లిపోనంక, అప్పల్సాంవి కొట్టుకాడ కూసుంట బస్సుకోసం. ఆడ జనాలు వూసులాడుకుంతరు, వాలిండియరేడియనాగే," అంది కొంటెగా నవ్వుతూ. సంద్రాలుకి నలుగురు పిల్లలు. వాళ్లని బళ్లో వెయ్యలేదేం అన్నాను మరోరోజు.

"మాకేల సదుగుల్తల్లీ. ఆబోగాలన్నీ తమనాటోరికి తగుతవి. రెక్కాడితే గాని డొక్కాడని బతుగులు మాంవి. డొక్కలోకి సంగటెల్తేనే రెక్కలాడే పేనాలు. ఆల్లు నలువురూ నాల్రూకల్తెస్తే, నానో నాలుగట్టుకొస్తె తలో ముద్దా మింగుడడతది. నేకుంటే అందురం పస్తులే. మాబిడ్డలే మాకు ఆస్తి బుల్లెమ్మా," అంది.

విద్యలేనివాడు వింతపశువు, విద్యవలన కలుగు వినయంబు అంటూ చదవడానికి నాకు నోరు రాలేదు.

తాను మతం పుచ్చుకున్నంతమాత్రాన తనబతుకేం రంగేళీ బతుకయిపోలేదనీ, అధికంగా ఒరిగిందేం లేదనీ, జ్ఞానోదయం అయి ఇంటికి తిరిగొచ్చేసింది సంద్రాలు. కాని అప్పటికే దానిమొగడు మరో జూనియర్ సంద్రాలుని తెచ్చేసుకుని సెటిలయిపోయేడు. దాంతో కనిపించిన బస్సెక్కేసి, సింహాచలం సివార్ల దిగిన సంద్రాలుకి జిగినీసాయిబు తగిలేడు. "నాకింత గంజి కాసొయ్యి, నీకింత సోటిస్తాను" అన్నాడు వాడు. తలూపింది సంద్రాలు. అయితే సంద్రాలుకి ఆ టీకొట్టు వెనక కమ్మలగుడిసెలో కూచుని జిగినీసాయిబు తెచ్చిన డబ్బుల్తో కాలచ్చేపం సేసుకుంటా కూకోడం నచ్చలేదు. అంచేత, దొడ్లో నాలుగు పాదులు పెట్టి, ఆకూరలు నాలుగు వీధులంట తిరిగి అమ్ముకు, వచ్చిన డబ్బుల్తో "నానూ ఓమడిసినేని" గర్వంగా తలెత్తుకు తిరుగుతున్నాది.

"ఏటుండిపోతాదంటూనే మళ్లీ ఈతాపత్రయం అంతా ఏమిటి?" అన్నాను మరోరోజు నవ్వుతూ.

కూరలవ్యాపారం ఎందుకూ, టీకొట్టుమీద వచ్చిన ఆదాయం ఇద్దరికీ సుష్టుగా సరిపోతుంది గదా అన్నాట్ట జిగినీసాయిబు. అందుకని అడిగానామాట. "మడుసులం గంద. ఆపరమాతుముడేటి సెప్పినాడూ నీడూటీ నువ్ సేసుకుంట వో. ఆఫైయవ్వారంవంత నాన్ సూసుకుంతనన్నడు గంద. అంటే ఏటీ. నువ్వు మడిసి జలమెత్తనందుకు నీకో దరమం వున్నాది. అది నువ్ సేసుకోవాల. అంతే గానీ అదేటీ, ఇదేటీ అంట లాపాయంటులు నాగరాదు," అంటూ లాపాయింట్ పాఠాలు చెప్పేసింది నాకు ఏకటాకీని. అర్థశతాబ్దం దాటినా సంద్రాలు భాషణలు నామనసులో చెక్కు చెదరకుండా అలానే వున్నా.యి ఈనాటికీనూ నిన్నో మొన్నో విన్నట్టు..

నీర్కావిపంచెలా వెలవెలబోతున్న నింగీ, ఆనింగిలోకి తొంగి చూస్తూ, బోడికొమ్మల్తో అస్థిపంజరాల్లా వాకిట్లో నిలబడ్డ మేపుల్ చెట్లు, మీద పడుతున్న మంచుతో బూడిద పూసుకుని తపోనిష్ఠలో వున్న పరమయోగుల్లా నిలబడి కాలగతికి అద్దం పడుతున్నాయి. చెప్పుకోదగ్గ కారణంలేకుండానే నామనసు మొద్దు బారిపోయింది. వేడి వేడి పకోడీలు సేవిస్తూనో, వెచ్చగా ముసుగుదన్ని ఏలోకాల్లోకో తేలిపోతూనో పొద్దుపుచ్చుకోవలసిన సుందర సమయం. సంద్రాలు గుర్తొచ్చింది ఏటుండిపోద్దల్లీ అంటూ, అసందర్భంగానే.

అమెరికాలో దిగబడి ముప్పై ఏళ్లు దాటుతోంది.. గత ఇరవై యేళ్లలోనూ ఏడు కంప్యూటర్లు అయేయి. అయిదున్నర ఇంచీల ఫ్లాపీలనుంచి అరచేతిలో ఆమలకములవలె ఇమిడిపోయే సీడీలదాకా సాంకేతిక ఇంద్రజాలంలో పడి కొట్టుకుపోతున్నాను ఏటివాలులో ఓటుపడవలా... ఏటా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న"న్యూ అండ్ ఇంప్రువుడు" గాడ్జెట్టుల అడుగులకి మడుగులొత్తుతూ, నాతిచరామి అనుకుంటూ నడవకపోతే నా రాతలు కాలదోషం పట్టిపోతాయేదేమోనని భయం. అయిదురకాల తెలుగుఫాంటులు మార్చాను నిత్యనూతనంగా వచ్చిపడుతున్న సిస్టములవత్తిడికి గిలగిల్లాడుతూనే.

ఈవైరాగ్యానికి అసలు కారణం నిన్న నా బాసురుడి సతాయింపు. అ-నుంచి క్షవరకూ తెలుగు నేర్చిన ఓఅమెరికను ఓచిన్న కంపెనీ మొదలుపెట్టాడు భారతీయభాషలలో వున్న సాహిత్యాన్ని డిజిటలైజు చేసి, సర్వాంగసుందరంగా ఫార్మాటింగు చేసి, చక్కని ముఖపత్రంతో శాశ్వతంగా పదిలపరుస్తాం అంటూ. ఆయన మార్కెటింగ్ చూసుకుంటానన్నాడు. నాకు బిజినెస్ బుర్ర లేనందున నేను అతని దగ్గర చేరేను. నాపని పైన చెప్పిందంతా చెయ్యడం. తెలుగువాళ్లు బోలెడు డాలర్లు గుమ్మరించి మాచేత ఈపని చేయించుకోడం ఎంచేతో నాకు అర్థంకాదు. దేశంలోనే తెలుగువారిచేతే చేయించుకోవచ్చు కదా. అవుట్సోర్సింగులో ముచ్చట్లు అనుభవించడానకా? అలాచేస్తే కానీ ప్రపంచీకరణ అనిపిపించుకోదనా? తెల్లవారిచేతిలో తెలుగు మరింత తెల్లమవుతుందనా? ఏమో మరి. ఇంతకీ నాకు వచ్చిన తెలుగుపుస్తకంలో భాష పరమఘోరంగా వుంది. "ఆయన పచ్చి శాకాహారము తినిపించబడవలసిన అవుసరము కలిగెను. స్నానము చేపించుటకు ఇతరులు లేక పరివేషకులు పస్తువులు తెచ్చి ఇచ్చుడకు కవలసిన వస్తు సందాయంనకు వారు దుకానములో తీసుకొనిరాకుండుటకు..." ఇలా తలా తోకా లేని వాక్యాలూ, ముద్రారాక్షసాలూ పుష్కలంగా వున్నాయి.

నేను బాసుబాబుకి ఆమాట చెప్పి, "తప్పులు దిద్ది పంపమని అడగండి" అన్నాను.

దానికి ఆయన కోపం తెచ్చుకోకుండా, స్వరం బాగా తగ్గించి, కాస్త ముందుకి వంగి, "నీకు ఇచ్చినపని చెయ్యడమే నీవంతు. మనం వారిని తప్పులు పట్టరాదు" అన్నాడు, మళ్లీ ఏం అనుకున్నాడో, "నేను వాళ్లని అడుగుతాను, ఈలోపల నీపని మొదలుపెట్టు" అన్నాడు.

మంచి కాపీ వచ్చింతరవాత ఒకేసారి చెయ్యొచ్చు కదా అంటే అతనికి నచ్చలేదు. ఆయనగారి నిజబాధ ఆతప్పులు నేను పట్టననేమో. నేనేదో నాపాండిత్యం ప్రదర్శించేస్తున్నానన కుంటున్నాడేమో.... మిడిమిడి భాషాపరిజ్ఞానంగలవారితో మామూలుగా వచ్చే చిక్కే ఇది. అంతర్జాలంలో తెలుగు ముంగిళ్లు చూస్తూ కూచున్నాను. తెలుగుపుస్తకాలన్నీ డిజిటలైజు చేస్తున్నారుట, వాటిని శాశ్వతం చేసి కాపాడుకోడానికి. నాకు నవ్వొచ్చింది. నేను కూడా ఆదోవలోనే నడుస్తున్నాను మరి. అసలు మనదేశంలో 19వ శతాబ్దంలో ముద్రణ మొదలు పెట్టినప్పుడు వాళ్లవుద్దేశ్యం మనజ్ఞానసంపద ఎక్కువమందికి అందుబాటులోకి తీసుకురావాలని. శాశ్వతంగా వుంటుందన్నది రెండోకారణం. ఇప్పుడు ఆఅభిప్రాయానికి తకరారొచ్చింది. కాయితాలు చెదలుతినేస్తాయనీ, వానల్లో వరదల్లో ఆనవాలు లేకుండా కొట్టుకుపోతాయనీ డిజిటలైజు చేస్తున్నారు. అలా చేస్తే దేశంలోనే కాక ఖండఖండాంతరాలకి విస్తరిల్లుతాయనీ, అవి పరమ శాశ్వతం అయిపోడానికి మరి ఇహ ఢోకా లేదనీ అభిజ్ఞుల అబిప్రాయం. నిజంగా??

నాకు దిగులు ముంచుకువస్తోంది. ... నేను కూడా కంప్యూటరుయుగం వచ్చేసింది కదాని నాకథలు శాశ్వతం చేయడంకోసం నీలితెరకెక్కించడం మొదలుపెట్టేను.

ముందు మరోమాట చెప్పాలి. నేను ఇరవై ఏళ్లకిందట. ఓసంస్కృతం నేర్చిన అమెరికనుప్రొఫెసరుగారు తయారుచేసిన తెలుగుఫాంట్స్‌తో టైపు చేసి ఐదుంబావు అంగుళాల ఫ్లాపీలమీద పదిలపర్చుకుంటూ వచ్చేను. ఆఫాంట్స్ వాడకం అట్టే కాలం నిలవలేదు. కంప్యూటరు అప్‌గ్రేడు చేసుకున్నప్పుడే పోతన ఫాంటులు వాడడం మొదలుపెట్టేను. ఆతరవాత శ్రీఫాంట్స్ బావున్నాయని ఓసుమిత్రుడు ఇండియావెళ్లినప్పుడు కొనుక్కొచ్చి ఇస్తే, అవి వాడేను. మధ్యలో ఇంకేవో వాడేను. ఐదుబావుఫ్లాపీలు పోయి మూడున్నర అంగుళాల ఫ్లాపీలొచ్చేయి. ఇప్పుడు నాకంప్యూటరులో అసలు ఫ్లాపీడ్రైవే లేదు. దానికోసం వేరే ఫ్లాపీ డొక్కు కొనుక్కోమన్నారు. నేను కొన్న శ్రీఫాంటులతో పీడీయఫ్ చేసినకథలు ఈనాడు కొన్ని సరికొత్త కంప్యూటరులు అపార్థం చేసుకుని అక్షరాల్ని గజిబిజిగా ఆలికేస్తున్నాయి బాబిగాడు వేసే ముగ్గుల్లా. ప్రోగ్రామరులు వున్న ఫాంటులని శాశ్వతంగా వాడే ప్రయత్నం చెయ్యడానకి బదులు కొత్త కొత్త ఫాంటులు రాసిపారేస్తున్నారు. ఇప్పటికి అయిదు రకాలు వాడిన నన్ను ఈసాంకేతికులు మరో ఫాంటు రాసేం --దీనికి తిరుగులేదు, దీనికిదే సాటి, వాడి చూడండంటున్నారు.

నాబాధ - నాపాత కథలు ఎంతకని మళ్లీ మళ్లీ టైపు చేసుకుంటూ కూర్చోనూ? నావల్ల కాదు.

చిన్నప్పుడు ఎంతో ఆసక్తిగా బట్టీపట్టిన గీతం పాడుకోవాలనిపిస్తోంది. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమసమూహములు, ... చక్రవర్తి అశోకుడేడీ, ... జగద్గురు శంకరుండేడీ". నిరుడుకురిసిన హిమ సమూహములని వదిలిపెట్టి, పద పదమంటూ ముందుకు తోసుకుపోయాడు శ్రీశ్రీ మరోప్రపంచానికి .... పదికాలాలపాటు నిలబెట్టుకుని తరతరాలా వారసత్వపు హక్కుగా అనుభవించవలసిన మిద్దెకి ఉద్వాసన చెప్పి, నేను ఎడతగని న్యూ ... ఇంప్రువ్డ్ ... ఎండ్ అల్టిమేట్ ... అనుక్షణం మారిపోతున్న సంస్కృతికి దాసోహం అనుకుంటూ, నిత్యనూతనమైన వింతలకోసం, నాలుగుక్షణాల మెరుపులకోసం ఆత్రపడిపోతూ దినములు గడుపుతున్నాను.

ఏది శాశ్వతం అనుకుంటూనే ఏదో ఒకటి చెయ్యకపోతే పొద్దు పోదు. ప్రతివాణ్ణీ జీవితంలో పదిహేను నిముషాలపాటు కీర్తికాంత వరించి తీరుతుందంటారు అమెరికనులు. అందులో శాశ్వతం ప్రస్తావన లేదు. నిరుడు కురిసిన హిమసమూహములూ, నిన్నటి వార్తలూ పట్టించుకునే ఓపికలేదు. .. మనబతుకులు ఇవాళా, రేపటితో ముడిపడి వున్నాయి. నాడూటీ నేను చేసుకుంటూ పోవాలి. అంతే. సంద్రాలు ఎదురుగా నిలబడి ఏటుండిపోత్తల్లీ అంటూ ఎత్తిపొడిచినట్టయింది. సంద్రాలు నోట వెలువడిన మాటే

"అక్షరం" అనిపిస్తోంది ఈనాటి వెబ్‌జాలంలో చిక్కుకుపోయిన నాకు. నాడూటీ నేను సేస్కంటా పోవాల. అంతే. తెలివొచ్చింది. ఆచెత్తపుస్తకం తీసుకుని వున్నదున్నట్టు టైపు చెయ్యడం మొదలెట్టాను. మాబాసుకి కావలసింది నావేళ్లు కీబోర్డుమీద తకతకలాడుతున్నాయా లేదా అన్నదే కదా (నామాట- ఇది ఎందుకు రాసిందన్న సందేహం కొందరికైనా రాకమానదు. ఆసందేహానివృత్తికోసం -- మనసంస్కృతిలో వున్నచోట వుండడం, వస్తువు పదికాలాలపాటు మనడం కోరుకుంటారు. ఆధునిక యుగంలో కదలిక పురోగమనానికి సంకేతం. కదుల్తూంటే పైకి పోతున్నట్టే లెక్క. పురోగమనంపేరుతో ఒకొక్కప్పుడు మనం పనికిమాలినపనులు కూడా చేస్తున్నామేమో, చేయాల్సొస్తుం దేమో అనిపిస్తుంది నాకు.)

---

**దీపాలు**

ఆకాశాన వెలిగే అద్భుత దీపాలు సూర్యచంద్రులు
సృష్టికర్త అందించిన అమూల్య బహుమానాలు
అవని పైని రమణీయ రంగు దీపాలు
మానవుని మేధాశక్తికి నిదర్శనాలు
కలవారి జీవన జ్యోతులు కళాకాంతుల దీపాలు
లేనివారి ఆశా జ్యోతులు తైలాల దీపాలు
ఆరాధనకు నివేదనకు ఆత్మా స్వరూపాలు
సత్యశోధనకు నిత్యసాధనకు మార్గదర్శకాలు
పాపాలు శాపాలు బాపే పవిత్ర జ్యోతులు

పండితులు వెలిగించే అఖండ జ్యోతులు
నిరంతర జ్ఞాన ప్రకాశ జ్యోతులు
పరమపురుషులు వెలిగించే పరంజ్యోతులు
వేడుకలకు వెలిగించే దివ్వెల తోరణాలు
సంతోష సౌఖ్యాల స్వాగత ద్వారాలు
ఇంటింట దీపావళికి వెలిగిన దీపాలు
రాక్షస సంహారానికి ఆనంద చిహ్నాలు
ఈ తరం వారు వెలిగించాలి విశ్వప్రేమ జ్యోతులు
మానవత మనుగడకు ఆరని పరంజ్యోతులు

**ఝాన్సీ యలమంచి**

---


## VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM

**BUSINESS* EXECUTIVE *PROFESSIONAL *PERSONAL**

826 Inman Ave, Edison, NJ 08820
Phone:(732)396-4860, (732) 460-1335 Fax:(732)396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
Website: www.nmfn.com/thogaviswam

Our Financial Services Team is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients(Personal, Business, and Employer) quality Professional, Financial, Investment and Insurance Services. We are associated with the NORTH WESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS
*Life Insurance
*Insured Savings/Investment Plans
*Disability Income Plan
*Estate/Second-to-die Plan
*Health Insurance Plan
*Long Term Care Plan
*Visitor's Medical Insurance

INVESTMENT PRODUCTS
*Stocks, Bonds, Mutual Funds
*CDs, Money Market Funds
Zero Coupon Bonds

RETIREMENT PLANS
*IRA, SEP IRA, ROTH IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401 (k) Plan

*Funding Options
Securities & CDs

ANNUITIES
*Fixed & Variable
Annuities

# అమ్మాయి సీమంతం

**శ్యామలాదేవి దశిక, North Brunswick, న్యూ జెర్సీ**

ఏమిటీ అమ్మాయి సీమంతానికి లడ్లు, అరిశలు, సున్నివుండలు, చక్కిలాలు పంచాలీ అంటారా? అలాగే పంచుదాం లేండి! అలాంటివి చూసుకుందుకు నేనున్నానుగా?

మీరు తాత కాబోతున్నారని తెలిసి నప్పటినుంచీ మీకు భూమి మీద కాలు నిలవడం లేదు. అన్నింటికీ తగుదునమ్మా అని తయారవుతున్నారు! వాళ్ళ పిల్లకు వాళ్ళకు ఇష్టమైన పేరు పెట్టుకుంటారు. ఫలానా పేరు పెట్టమని మీరు ఎందుకు చెప్పటం?

వారం రోజులనాడు అమ్మాయికి-అల్లుడికి తెలియకుండా డాక్టర్స్ ఆఫీసుకు ఫోను చేసి బేబీ వివరాలు అడిగారట? ఇన్నేళ్ళ నుంచీ ఇక్కడ వుంటూ ఏం నేర్చుకున్నారు? మన పిల్లలైనా పరాయి వాళ్ళతో వున్నంత జాగ్రత్తగా వుండాలని తెలియక పోతే ఎలా?

రోజూ షాపింగ్ అంటూ వెళ్ళి మీ ఇష్టం వచ్చినట్లు ఏమిటేమిటో కొనుక్కు తెస్తున్నారు. నాకు తెలీక అడుగుతాను ఈ రోజుల్లో పసి పిల్లలకు ఏం కావాలో మీకేం తెలుసుటా?

అమ్మాయి ఇంటికి రావడం ఆలస్యం "దానికి అవి చేసి పెట్టు ఇవి చేసి పెట్టూ" అని నాకు పురమాయింపులు ఇస్తున్నారు. మొన్నటికి మొన్న అది అడిగిందంటూ అప్పటికప్పుడు నాచేత జిలేబీలు-బజ్జీలు చేయించి శుభ్రంగా మీరు లాగించారు! అసలు అమ్మాయి బరువు పెరగటం ఎలా వున్నా, నెల నెలా మీ బరువు పెరుగుతోంది చూసుకుంటున్నారా?

ఏమిటీ రాబోయే మనవడినో-మనవరాలినో ఆడించటానికి బొజ్జ వుంటే బావుంటుందని కావాలనే పెంచుతున్నారా? అన్నింటికీ ఏవో సమాధానాలు రెడీగా పెట్టుకుంటారు! ఈ మధ్య నేను స్వీట్లు చెయ్యడం మానేసానని, మిమ్మల్ని చిరుతిళ్ళు తిననివ్వటం లేదని అమ్మాయిని అడ్డం పెట్టుకుంటున్నారు. కూతురి సీమంతానికి ఇంత శ్రద్ధ ఎందుకు చూపిస్తున్నారో నాకు బాగా తెలుసు! నా చిన్నప్పుడు మా అన్నయ్య కూడా స్వీట్ల కోసం నన్ను కాకా పట్టేవాడు! చిరుతిళ్ళు అంటే మహా ఇష్టపడే మా అన్నయ్య, ఎప్పుడూ వూళ్ళో ఎవరింట్లో పెళ్ళిళ్ళు జరుగుతాయా, ఎవరు పేరంటాలకు పిలుస్తారా అని ఎదురు చూసేవాడు. వాడికి ఏ ఏ సందర్భాలలో ఏమేం ఇస్తారో బాగా తెలుసు! నేను పేరంటం నుంచి రావడం ఆలస్యం, నా జేబురుమాల మీద దాడి చేసి తనకు ఇష్టమైనవి గబగబా తీసేసుకునేవాడు!

నేను వెళ్ళనంటే నన్ను బతిమిలాడి, నా కోసం దొడ్లో సన్నజాజి పూలు కోసి, వాడే మాల కూడా కట్టి, నా పరికిణి చెంబుఇస్త్రీ చేసి పెట్టి ఎలాగో అలా నన్ను మంచి చేసుకునేవాడు. పేరంటాలు అంటే పరమ బోర్ అనుకునే నన్ను, పేరంటం అంటే పరమానంద పడే అన్నయ్యను చూసి, మా అమ్మ నేను మొగపిల్లవాడిగా అన్నయ్య ఆడపిల్లగా పుడితే బావుండేదని అంటూ వుండేది!

నేను ఎనిమిదో క్లాస్ లో వున్నప్పుడు మా వూళ్ళో సుబ్బరాజు గారి అబ్బాయి పెళ్ళి చెన్నపట్నంలో వున్న అమ్మాయితో జరిగింది. ఆ అమ్మాయి మొదటిసారి అత్తవారింటికి వచ్చిందని వూళ్ళో ఆడవాళ్లందరిని పిలిచి ఘనంగా పేరంటం చేసారు. అమ్మ వెళ్ళక పోతే బాగుండదన్నా "నాకు పరీక్షలు దగ్గరకు వస్తున్నాయని నేను నోట్స్ రాసుకోవాలని" వెళ్లనని కూర్చున్నాను. ఇంక మా అన్నయ్య మొహం చూడాలి! నేను కనుక పేరంటానికి వెళితే తిరిగి వచ్చేటప్పటికి నా నోట్స్ తనే రాసి పెడతానని బేరానికి వచ్చాడు. అప్పుడు నేనూ ఇదే ఛాన్స్ అని వాడి చేత కొత్త గాజులు, రిబ్బన్లు కూడా కొనిపించుకున్నా!

ఆ రోజు, రాజు గారింట్లో వాళ్ళు పంచిన బూందీ లడ్డూలు.... పంచదార చిలకలు.......కోవా బిళ్ళలు......మెడ్రాస్ మురుకులు ...చక్కిలాలు...గురించి వూళ్ళో అందరూ ఎంత గొప్పగా చెప్పుకున్నారో! పేరంటానికి వెళ్తూ అందరం అలవాటుగా మా జేబురుమాళ్ళు మేం తీసికెళ్ళాం, కానీ పెళ్ళివారు అందరికీ కొత్త జేబురుమాల్లో ఇవన్నీ పెట్టి ఇచ్చారు! నేను ఇంటికి తీసుకొచ్చిన ఆ మూట చూసి మా అన్నయ్య మొహం మతాబులా వెలిగిపోయింది!! " చూసావా పద్మా నువ్వు వెళ్లక పోతే ఇవన్నీ

మిస్ అయ్యేవాడ్ని" అంటూ మా అన్నయ్య నిజంగానే "పండగ" చేసుకున్నాడు! మీరు కూడా ఈ వంకతో మీకు ఇష్టమైన స్వీట్లు తినాలని చూస్తున్నారు నాకు తెలియదనుకోకండి! అసలు ఈ శ్రద్ధా, హడావిడి నేను కడుపుతో వున్నప్పుడు ఏమైనాయిటా?! నా అచ్చట్లు ముచ్చట్లు జరిపించ లేదేం?

ఆ రోజుల్లో మనందరికీ పెద్ద దిక్కయిన సుభద్రమ్మ గారే నాలుగు తెలుగు కుటుంబాలను పిలిచి నాకు సీమంతం జరిపించారు. మీకు గుర్తుందా ఆవిడ చేసిన చలిమిడి పాకం అందరం గ్లాసుల్లో పోసుకుని తాగటం?! అప్పట్లో మీ మగాళ్ళందరూ పేరుకు అమెరికాలో వుంటున్నా అసలైన ఆంధ్రా అబ్బాయిల్లాగే వుండేవారు. మాకేమి తెలియదని అమాయకుల్ని చేసి ఆడించేవారు. ఇక్కడెవరు పేరంటాలు చేసుకోరని అమెరికాలో పురిటికి పుట్టింటికి వెళ్ళరని అంతా ఆసుపత్రి వాళ్ళే చూస్తారని కల్ల బొల్లి కబుర్లు చెప్పేవారు!

మూడు రోజుల పసి గుడ్డును ఇంటికి తీసుకొచ్చాక ఏం చెయ్యాలో తెలియక ఒకరి మొహాలు ఒకరం చూసుకున్నాం. ఆ రాత్రి క్రిబ్బ్ లో పిల్లను పడుకోపెట్టి భయంతో ఇద్దరం అక్కడే కాపలాగా కూర్చున్నాం. కుర్చీల్లో కునికిపాట్లు పడుతున్న మనం మధ్య రాత్రి లో పిల్ల ఏడుపుకు ఉలిక్కిపడి లేచాం.

"ఇంటికొచ్చాక అంతా నేను చూసుకుంటాను" అన్న మీరు అర్జెంట్ పనొచ్చిన్దంటు నా ఖర్మానికి నన్ను వదిలేసి మర్నాడే ఆఫీసుకు ఉడాయించారు గుర్తుందా? టైం దొరికితే పసిపిల్ల తో ఆడుకోవటం.......అమ్మాయితో కలిసి సమానంగా అల్లరి చెయ్యటం....... కొండ మీద కోతి అడిగినా తెచ్చి కూతుర్ని ముద్దు చేయడం....... మీ వంతు అయితే, దాని మంచి - చెడు చూస్తూ దాని ఆగడాలు భరించటం నా వంతు అయింది. ఇక్కడ పుట్టి పెరిగే పిల్లల్ని పెంచటానికి ఆ రోజుల్లో అందరి తల్లి తండ్రుల్లాగే మనమూ కష్టపడ్డాం.

"ఇది అంతా మా అమ్మే" అంటూ మీ అమ్మ గారి పేరు పెట్టి "తల్లీ" అంటూ పిలుచుకునే మీ అమ్మాయి తల్లి కాబోతుంది అంటే ఆశ్చర్యంగా లేదూ? మన కంటికి కనిపించకుండా ఈ కాలం ఎలా పరిగెత్తుతూ వుంటుందో కదా? ఇదిగో మీ మంచి కోరి చెప్తున్నా మీరు మీ స్పీడ్ తగ్గించుకోక పోతే అసలుకే ముప్పు వస్తుంది,
***గ్రాండ్ ఫాదర్ అవకుండానే మిమ్మల్ని గ్రాండ్ చేస్తారు జాగ్రత్త మరి!***


This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## అమెరికా అమ్మమ్మ

**- భారతి భావరాజు**

నాకు మటుకు 21వ శతాబ్దంలో అమెరికాలో అమ్మమ్మలు నాలుగు తరగతులుగా పెర్కొనవచ్చనిపిస్తుంది. ఈ పేరుగన్న అమ్మమ్మలలో నేను పూర్తిగా "అమెరికా అమ్మమ్మ"నని గర్వంగా చెప్పుకుంటున్నాను. 40 ఏళ్ళక్రితం ఆమెరికా వచ్చి స్థిరపడిన వాళ్ళలో మేమూ ఒకళ్ళం. మా అమ్మాయిలిద్దరూ ఈ దేశంలో పుట్టి పెరిగి, చదువులు ఉద్యోగాలు చేస్తూ పెళ్ళిచేసుకుని ఇక్కడే నివసిస్తున్న రెండవ తరం ఇండో-అమెరికన్స్. నేను మొదటిసారిగా 11 సంవత్సరాలక్రితం అమెరికా అమ్మమ్మల జాబితాలో చేరాను. ఇది మొదటి తరగతి.

మిగత తరగతులంటారా...

రెండో తరగతి అమ్మమ్మలు, అంటే, "గ్రీన్ కార్డ్ దాటి సిటిజేన్షిప్" గడించి అమెరికాలో స్థిరపడిన అమ్మమ్మలన్నమాట. అంటే అమెరికాలో కూతురింట్లో నివసిస్తూ, మనుమల్ని పెంచడంలో కొంత పాలు పంచుకోవడమన్నమాట. మనవల్ని ఇంట్లో పెరుగుతుండగా చూడడమే కాకుండా వాళ్లకి దగ్గరవుతారు.

ఇక మూడవ తరగతివారు, అంటే భారతదేశం నుండి కొన్ని సంవత్సరాలగా అమెరికాలోని "గ్రీన్ కార్డు" గడించిన అమ్మమ్మ"లు. వీరు సంవత్సరానికి సుమారు ఆరు నెలలు అమెరికాలో అమమ్మలుగా, ఆరు నెలలు ఇండియా (మనుమలకి) అమ్మమ్మలు గా వుంటారన్నమాట. అమెరికా మనవలతో ఒకరంటే ఒకరికి, కొత్త పాత అలవాట్లకు సర్దుకునేసరికి ఆరు నెలలు దాటి ఈ అమ్మమ్మలు ఇండియా వెళ్ళిపోతుంటారు.

మరింక నాలుగో తరగతి అంటే, పది సంవత్సరాల "అమెరికా రాకపోకల" వీసాతో అప్పుడప్పుడు వచ్చి కొన్నాళ్ళపాటు మనుమలతో గడిపి వెళ్లిపోతుంటారు. అప్పుడప్పుడు వచ్చే ఈ అమ్మమ్మలంటారా, "హరి పిడుగా, ఇంత పోడుగెప్పుడయ్యావురా మొన్ననేగా చూశాను (రెండేళ్ళ క్రితం)" అని మనవలను చూసి ఆశ్చర్య పడిపోతుంటారు ఈ కోవకి చెందిన అమ్మమ్మలు.

నిజంగా చెప్పాలంటే మరొక్క తరగతి అమ్మమ్మలు కూడా వున్నారు. వీళ్ళు అమెరికా ఎప్పుడూ రాకపోయినా, అమెరికానుండి ఇండియా అప్పుడప్పుడు వస్తూ పోతున్న మనుమలకి అక్కడే వుంటూ ప్రేమాభిమాన్నాల్ని చూపిస్తుంటారు. ఇండియాలోనే వుండిపోయిన అమ్మమ్మలు మనమలున్న నాలుగురోజులూ అటు అమెరికా వంటలు చేయాలా, ఇటు అరిసెలు, పూతరేకులవంటి తెలుగు రుచుల్ని చూపాలా అనుకుంటూ వుండగానే పుణ్యకాలం గడిచిపోయి తిరిగి అమెరికా వెళ్ళిపోతున్న ఈ మనుమల్ని ఎప్పుడూ చూస్తానా అని విచారించే అమ్మమ్మ లెందరో.

నేను ఉద్యోగం చేస్తుండగా "అమెరికా అమ్మమ్మ"నయ్యాను. కారు నడుపుతూ, నా ఇల్లు, ఉద్యోగం, మిగత పనులు జరుపుకుంటూ తరచూ దగ్గరున్న అమ్మాయికి, మొదటి మనుమరాలికి, సహాయం చేశాను. కానీ మూడేళ్ళ తరువాత మనవడు రాగానే ఉద్యోగం నుండి రిటైర్ అయి మనుమలకి మరింత దగ్గరయ్యాను. "రిటైర్డ్" కాదు "రీ-టయర్డ్" అని మా చెల్లెలు పరిహాసంగా అంటూ వుంటుంది. నువ్వుకూడా అమ్మమ్మ అయ్యేదాకానే ఇలాంటి జోక్స్ అంటు నేనూ నవ్వేస్తాను.

నేను, మావారు 35 సంవత్సరాలుగా ఉన్న వూరులో ఇల్లు అమ్మి ఈమధ్యనే ఇంకొక వూరికి కొత్త ఇంటికి మారాం. మా స్నేహితులు రామారవుగారితో ఇల్లు మారాం మనవల కారణంగా అనగానే, ఆ పెద్దమనిషి "మనవలకి దగ్గరగానా, దూరంగానా" అన్నారు. "హీ...హీ...హి...." అని మావారు నవ్వుతుంటే చెప్పొద్దూ నాకు మాత్రం మగవాళ్ళకి ఆడవాళ్ళకీ ఆప్యాయత చూపడంలో అదే తేడా అనిపించింది. అసలు మనవల దగ్గరకి చేరాలనే ప్రయత్నంతో కదా ఇద్దరం ఆలోచించి ఒక ఇల్లు అమ్మడం మరొక ఇల్లు కొని మనవలకి దగ్గరగా చేరడం జరిగాయి! ఇవేమి గుర్తు లేవా, లేక స్నేహితులు రామారావుగారు ఎక్కడ తనని "సెంటిమెంట్స్ తాత" అని వేళాకోళం చేస్తారో నన్నభయమా అనుకున్నా మనసులో.

ఈ సంఘటన ఒక పార్టీలో ఫ్రెండ్ జానకిగారితో అన్నాక తెలిసిందేమిటంటే, మాలాగే ఎన్నో సంవత్సరాలుగా అమెరికాలో

ఉన్న ఈ ఫ్రెండ్స్, తాత అమ్మమ్మ అవగానే, ఎక్కడ దగ్గరలో వుంటే వాళ్ళ అమ్మాయి, అల్లుడూ మనుమల భారాన్ని భరించ మంటారో అని "భరించడం మా వల్ల కాదని అప్పుడప్పుడు మాత్రం విమాన ప్రయాణం చేసి చూసివస్తాం" అని చెప్పేసరికి ముక్కుమీద వేలు వేసుకున్నా. పైగా జానకిగారు "అయినా మన జాగ్రత్తలో మనం ఉండాలండి. మనం పెంచిన పిల్లలయినా, వాళ్ళ పిల్లలు వచ్చేసరికి, 'పెంపకంలో ఎన్నో మార్పులు వచ్చాయి, మీరు పెంచిన రోజులు వేరు, ఈ రోజులు వేరు' అని మా అమ్మాయి మాటి మాటికీ అంటుంటే నేను తట్టుకోలేనండోయ్! అక్కడికేదో మేం పెంచిన విధంలో పెద్ద లోపమున్నట్లు అంటూ, పైగా మనుమల విషయంలో ఏం తప్పు చేసేస్తామో అని అనుమానం ఈ నాటి పిల్లలకి' అనేసింది ఆవిడ.

ఏది ఏమయినా, ఎవరేమనుకున్నా నాకు మటుకు మా మనుమలకి దగ్గరగా నివసించడమే కాదు వాళ్ల ఆటపాటల్లో పాల్గొనడం, అమ్మాయికి, అల్లుడికి వీలుకానప్పుడు కారులో మనవల్ని తిప్పడం, తరచూ నాకు నచ్చిన వంటలన్నీ చేస్తూ వాళ్ళకి తినిపించి దగ్గరయ్యానన్న సంతోషం. అప్పుడప్పుడు మాఇంట్లో ఒకటి రెండ్రోజులు ఉంటారు కుడా. పిల్లలతో సరదాగా గడిపినప్పుడు నేను కుడా రెండు తరాల తేడా మరచి మనవలతో ఒకరిగా ఆయిపోతాను! పైగా అమ్మమ్మా, "you are great, you are cool, you are the best cook in the world" అంటూ బిరుదులు, బహుమానాలు ఇస్తుంటే, ఇంకేంకావాలి, నేను చాలా అదృష్టవంతురాలుగా భావిస్తాను.

మా అమ్మాయిలనిద్దరిని పెంచినప్పుడు బరువు భారాలుగా అనిపించి, యధాతధంగా గడిపాను ఆరోజులు అనిపిస్తుంది. కానీ ఇప్పుడు మా మనుమల్ని చూస్తుంటే మా అమ్మమ్మ అన్నమాట ఎంతో నిజమనిపిస్తుంది. "అసలుకంటే వడ్డీ మీద మమకారం ఎక్కువ" అంటుండేది. అంటే "అసలు" మన పిల్లలయితే దానిమీద వడ్డీ మన మనవలు....మీరేమంటారు?

**అలనాడు చందమామ**

అలనాడు చందమామ రావే జాబిల్లి రావే
అని వెండి వెలుగుల చల్లని జాబిలి ని చూపి
అమ్మ,బామ్మలు పసిబిడ్డలని లాలించి
గోరు ముద్దలు తినిపించారు.
వెండి దారాల మెరుపుల ముసుగులో
ప్రకృతి నిలువెల్లా పులకింప,
ప్రణయ జీవు లెందరో ప్రణయ రాగాల
వలపు తలపులతేలి పరవసించారు.

నేడు చంద్ర యాన్ సూర్య యాన్ అని
పరిశోధకులేందరో చంద్రుని పై
జలం, కొండలు వగైరా వగైరా అంటు
జాబిలి అందాలు జిలిబిలి వెలుగుల తళుకులు
పరిశోధనాదిశ లో పరిపరి విధాలప్రకటింప
పురాతన భావ గీత చరితలు చందమామ రావే
జాబిల్లి రావే లుమరుగున పడి మలిగిపోయే
తర తరాలజాబిలి కధలు కంచికేగే.

**కామేశ్వరి భమిడిపాటి**

"బ్యాంకు వాడి కూతురిని పెళ్ళి చేసుకోవడం చాలా తప్పయిందిరా !" విచారం గా అన్నాడు సూరి. "ఏమయ్యింది ? మంచి కుటుంబం , బ్యాంకు సంబంధం, ఇక కట్న కానుకలకు లోటు వుండదని అంటూ ఎగిరి గంతేసి చేసుకున్నావుగా పెళ్ళి?" అడిగాడు రాము. "అంతా నా ఖర్మకు వచ్చింది. కట్నం గా ఇచ్చిన ప్రతీ వస్తువుపై గోపాలం గారి ఆర్థిక సహాయం తొ అని రాయించి మరీ ఇస్తున్నాడు మా మామగారు. ఇంటికి వచ్చే వాళ్ల ముందు తలెత్తుకోలేకపోతున్నాను" ఏడుపు ముఖం తో అసలు సంగతి చెప్పాడు సూరి. ( అంతర్జాలం నుంచి)

## యుద్ధం

విరిగిన కొమ్మలా వాలిన తండ్రి చేతిని
తన గుప్పెటలో బంధించి
ఘనీభవించిన కన్నీళ్ళ నాపై
వేదనల తెరచాపలెత్తి
ఆ వైపు నిశ్శబ్దంగా నిలచిన ఆమె.
కరిగిన కారుణ్య వీచికనై
చార్టులో రిపోర్టులను మధించి
జారిపోతున్న కాలంతో
అవిశ్రాంతంగా పోరాడుతూ
ఈ వైపు పట్టుదలతో నిలచిన
నేను.
నివురు గప్పిన గాండీవాలై
మా మధ్య రెప్ప వేయక చూస్తూ
రెస్పిరేటర్లు, డీఫిబ్రిలేటర్లూ.
ప్రతి రోజూ అమ్ములపొదిసర్దుకుని
రుగ్మతలపై యుద్ధానికి
సన్నద్ధమవుతూనే ఉంటాను.
కాలం గడచినా, వ్యక్తులు మారినా
యుద్ధం మాత్రం నిరంతరం
సాగుతూనే ఉంటుంది,
వేలాది గాయాలను మాన్పుతూ

**డా. వైదేహి శశిధర్**

---

"నేనంటే నా భార్యకు ఈ మధ్య ఎంతో ఇష్టం పెరిగింది." గర్వంగా అన్నాడు రాజు "ఎలా చెప్పగలవు?" అడిగాడు గోపి. "అర్ధ రాత్రి ఒంటి గంటకు ఇంటికి వస్తున్నా అంట్లు తోమేందుకు వేడి నీళ్ళు పెట్టి ఇస్తుంది. తోమడానికి బొగ్గుపొడికి బదులు నిర్మా ఇవ్వడం మొదలు పెట్టింది. బట్టలు ఉతికెందుకు సబ్బులో నానేసి రెడిగా వుంచుతుంది. అన్నం తినడానికి నేనెంత కష్టపడతానో అని ఏమీ మిగల్చకుండా అని మొత్తం తినేసి గిన్నెలు ఖాళీ చేసేస్తుంది." అసలు సంగతి చెప్పాడు రాజు. నోరు తెలేశాడు గోపి. ( అంతర్జాలం నుంచి)

---


# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

## తెలుగుకు వెలుగు జూపండి

- గోటేటి శ్రీరామారావు

తెలుగువాళ్ళం మనం తెలుగు వాళ్ళం. ఏనాటివాళ్ళం. ఎన్ని యుగాలవాళ్ళం. ఎంత దూరం పయనించి వచ్చినవాళ్ళం. విశ్వామిత్రునికి ముందు, వాల్మీకికిముందు, పరశురామునికి ముందు, శ్రీరామునికి ముందు, శ్రీకృష్ణునికి ముందు మన తెలుగువాడున్నాడు. మహాభాగవతము, మహాభారతము, వాల్మీకి రామాయణ మునందు తెలుగువాడి ప్రస్తావనం వుంది. తెలుగువాడి ప్రాముఖత్వం ఉన్నది. వీటికి ప్రామాణిక సత్యము లున్నాయి. విశ్వామిత్రునికి ముందే, ఆర్యావర్తానికి మధ్యలో వున్న వింధ్య పర్వతాలకు ఇవతల, అవతల పాలన చేస్తున్న జాతులలో తెలుగువాడు సార్వభౌముడిగా ఉన్నాడు. ఆదికవి వాల్మీకి వ్రాసిన రామాయణంలో ఆంధ్రుల గురించిన ప్రస్తావన యున్నది. సీతాన్వేషణం చేయవలసిన ప్రదేశాలలో ఆంధ్ర దేశంలో కూడా వెదకమని సుగ్రీవుడు వానరులకిచ్చిన ఆదేశంలో ప్రస్తావిస్తాడు. మహాభారతంలోని శాంతి పర్వంలో ధర్మరాజు సర్వ ప్రజోత్పత్తిని గురించి చెబుతూ "ఆంధ్రులు" ఉన్నారని అంటాడు. మహాభాగవతంలో శుకుడు చేన హరిస్తుతిలో విష్ణుమూర్తిని కొలిచిన ఆంధ్రులు కొలిచిన శ్రీహరికి తాను ప్రణతులర్పిస్తున్నా నంటాడు. బలిచక్రవర్తి ఆరుగురు కుమారుల్లోనూ ఒకడు ఆంధ్రను పాలించాడని భారతమే చెబుతున్నది. వాయుపురాణంలో ఆంధ్ర రాజుల ప్రస్తావన ఉన్నది.

క్రీ.పూ. 400 సం||ములో భారతదేశం దర్శించిన గ్రీకు పర్యాటకుడు మెగస్తనీసు, మౌర్యుల తరువాత చతురంగా బలులు, శౌర్యవంతులు ఆంధ్రులే అంటూ ప్రశంసించాడు. ప్రతీ ఇంటికి ప్రాకారం ఉంటుందనీ, ప్రతి నగరానికీ పరిమత ఉన్నతమైన ప్రహరీలుంటాయనీ, ఆంధ్రుల గృహనిర్మాణ శైలి ఎంతో గొప్పగా ఉంటుందని వ్రాసాడు. అశోక చక్రవర్తి తన ధర్మ లిపి శాసనంలో తన రాజ్యంలోని ఆంధ్రులు ధర్మవర్తనులని, బుద్ధుని ధర్మ బోధనలను తు.చ. తప్పకుండా ఆచరిస్తున్న ధర్మమూర్తులన్నారు

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

VENKAIAH DAMA MS PE. CLU. ChFC


143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

(In Financial Services since 1976)



TAX SAVINGS and/or DEFERRALS

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

అశోక చక్రవర్తి మరణించిన కొంతకాలానికి, దక్షిణాపథం లోని జాతులన్నిటినీ ఏకం చేసి శ్రీముఖుడనే తెలుగు రాజు విశాల సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసాడనీ, తూర్పునున్న బంగాళాఖాతంనుంచి పడమటి కనుమల వరకూ రాజ్యాన్ని విస్తీర్ణ పరిచాడు. అతడు శాతవాహన వంశస్తుడు. శ్రీముఖుని తరువాత శాతకర్ణి రాజ్యపాలన చేసాడు. అతడతిపరాక్రమ శాలి, శౌర్యవంతుడు. అశ్వమేధ, రాజసూయ యాగాలను చేసాడు. ఆంధ్రరాజ్యమును పాటలీపుత్రము వరకునూ విస్తరింప చేసాడు. సంస్కృతాంధ్ర భాషలు రెండింటినీ పోషించాడు. రాజప్రాపకంతో కవులూ, పండితులూ అనేక కావ్యాల్ని వ్రాసారు.

శాతవాహనుల కాలంలోనే దక్షిణాదిన సంస్కృతికి, సాంప్రదాయాలకు పెద్ద పీటవేసారు. వీరి కాలంలోనే రోములో విస్తారంగా వాణిజ్యవ్యాపారాలను చేశారు. రోమను చక్రవర్తుల నుంచి అంధ్ర వర్తకులు బంగారు నాణెములను మన దేశానికి తీసుకుని వచ్చారు. శాతవాహన చక్రవర్తులు తెలంగాణాలోని కొండాపురంలో నాణెముల తయారీకి టంకశాలనేర్పరిచారు. వీరికాలంలోనే వ్యాపార సంఘములేర్పడ్డాయి. వ్యాపారం ఎంతగానో అభివృద్ధిచెందింది.

శాతవాహనులలో 17వ రాజు హాలుడు సాహిత్యప్రియుడు. అతని కాలంలోనే సాహిత్యం బాగా అభివృద్ధి చెందింది. హాలుడే ఏడు వందల ప్రాకృత గాధలను సేకరించి "గాధాసప్తశతి" గ్రంధాన్ని వెలువరించాడు. హాలునిపాలనాకాలం స్వర్ణకవితాయుగమని చెప్పవచ్చు.

రాజులు వైదిక సంస్కృతి పట్ల, వేదముల పట్ల శ్రద్ధను చూపిస్తూ వచ్చారు. అపర శంకరచార్యులుగా కీర్తినొందిన విద్యారణ్యస్వామివారు శృంగేరీ అధిపత్యం వహించిన తరువాత వేదోపనిషత్తులూ, భాష్యాలూ పఠించే ఘనాపాటీలు ఆంధ్ర దేశంలో పెరిగారు. విద్యారణ్యస్వామి తెలుగువారు కావడం, తపస్సంపన్నులు కావడం తెలుగువారు చేసుకున్న పుణ్యఫలం. హరిహరరాయలు, బుక్కరాయలు వారిచే హంపీ విజయనగర సామ్రాజ్యం స్థాపింప చేయడంతో షోడశోప కళలను పోషించే ఓ ఆంధ్ర సామ్రాజ్యం ఏర్పడడానికి కారణమైంది. విద్యారణ్యస్వామి వారి కృపతో ధర్మబద్ధంగా, సస్యశ్యామల ఫలవంతంగా, కళాసాహిత్య విలసితంగా, హైందవ సాంప్రదాయ బద్ధంగా పుడమి పులకరించేట్టు రాజ్యపాలనం జరిగింది. ప్రజలు ధర్మపరులు, సత్యసంధులు. ధర్మం నాలుగు పాదాలా నడయాడిన కాలం. రత్నమాణిక్య రాశుల్ని దాన్యపురాశుల్లా పోసి కుంచాలతో కొలచి, విక్రయించిన కీర్తి తెలుగు వ్యాపారాలకు దక్కింది. గాలి ఓడల్లో విదేశాలకు వెళ్ళి, రత్నరాసులను, చీని చినాంబరాలను విక్రయించి వచ్చినదీ తెలుగు వర్తకులే! సత్యనారాయణ వ్రత మహత్యంలో మాయా అల్లుళ్ళయిన వైశ్య వర్తకులు, ఓడల్లో వెళ్ళి వ్యాపారం చేసిన కథే ఇందుకు నిదర్శనం. సాగర మార్గాన విదేశాలకు వెళ్ళినవాడు తెలుగువాడే! అగ్గిపెట్టెలో తొమ్మిది మూరల పట్టు చీరను పెట్టి విదేశీయులను ఆకర్షింప చేసినవాడు తెలుగువాడే!

ఇహ కృష్ణదేవరాయల కాలం వర్ణించడానికి అతీతమైనది. చరిత్రకారులు ఆయన్ను సాహితీ సమరాంగణ చక్రవర్తిగా పొగిడారు. ఆయన కొలువులో అష్ట దిగ్గజాలవంటి కవి సార్వభౌములే గాకుండా, శిల్పచిత్రకళలందు అత్యంత ప్రవీణులైన శిల్పులుండేవారు. ఆయన శిల్ప కళను అమితంగా ప్రోత్సహించాడు. ఆయన కాలంలోనే తిరుపతి, తిరుమల, శ్రీ కాళహస్తి వంటి క్షేత్రాలలో అద్భుత శిల్పకళా సమన్వితమైన ఆలయాలు అభివృద్ధిచెందాయి. ఆయన సహజంగా కవి, విద్వాంసుడు. ఆయనకు కృష్ణా జిల్లాలోని శ్రీకాకుళంలో గల ఆంధ్ర మహావిష్ణువు కలలో కనిపించి తెలుగులో ఓ కావ్యం వ్రాయమని ఆదేశించగా, ఆయన "ఆముక్తమాల్యద" అనే కావ్యాన్ని రచించారు. కృష్ణదేవరాయలు యుద్ధాలకు వెళ్ళేటప్పుడు కూడా కవులను వెంట బెట్టుకుని వెళ్ళేవాడని చరిత్రకారులు చెబుతున్నారు. తంజావూరు నేలిన తెలుగు రాజులు, రాజమహేంద్ర వరమును రాజధానిగా చేసుకుని పాలించిన రాజరాజనరేంద్రుడు తెలుగు సాహిత్యాన్ని ఎక్కువగా పోషించారు. ఆదికవిగా కీర్తినొందిన నన్నయ్య గారిచే "ఆంధ్ర మహా భారతము"ను వ్రాయింప చేసినది రాజరాజనరేంద్రుడే! రాజమహేంద్రవరం యొక్క మట్టి గొప్పదనమేమోగాని, పంతొమ్మిదవ శతాబ్దంలో ఉభయ భాషా ప్రవీణునిగా పేరొందిన శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు రామాయణ, మహాభారత,

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

భాగవత గ్రంధాలను తెలుగులో వ్రాశారు. ఆయన్ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం “ఆస్థానకవి”గా నియమించి గౌరవ స్థానంయిచ్చింది. వారి శిష్యులే తిరుపతి వెంకటకవులు. వారిలోన ఒకరైన చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారు కూడా “ఆస్థానకవి”గా గౌరవింప బడ్డారు. రాజమహేంద్రవరంలోని వేదాంతపరమైన అస్త్ర శాస్త్రాన్ని ఔపోసన బట్టిన ఓ తెలుగు శాస్త్రవేత్తను హిట్లర్ జర్మని పిలిపించుకుని, గోదాముల్లోని బాంబులు వాటంతటవే పేలిపోవడాన్ని గూర్చి చర్చించి, వారిని అణుశాస్త్ర పరిశోధనికునిగా, ఆచార్యునిగా జర్మనిలోనే అట్టే బెట్టుకున్నారు. ఆంధ్ర ప్రభువులు చతుష్షష్ఠి కళలల్లోను ప్రవేశము, అభిరుచి కలవారు. అందుచేతనే వారు చతుష్షష్ఠి కళలనూ ప్రోత్సహించారు. తెలుగువాడు చతుష్షష్ఠి విద్యలలోనూ విద్వాంసుడ నిపించుకున్నారు. ప్రయాణ వసతుల్లేని ఆ రోజుల్లో, సూర్యకిరణం చొరబడని కీకారణ్య ప్రదేశానికి తెలుగువాడు వెళ్ళాడు; సూర్యునిలా భాసించాడు.

ఈలా చెప్పాలంటే ఎన్నో విశేషాలున్నాయ్. ఉదంతాలున్నాయ్. ద్రుష్టాంతరంగా కొన్నిటినే చెప్పాను. ఇలాంటి వెన్నిటినో, తెలుగులోనే ఊపిరిగా చేసుకుని, తెలుగువాని ఔన్నత్యానికి మురిసిపోతూ, పద్దెనిమిది సంవత్సరాలుగా “ప్రముఖాంధ్ర” పత్రికను వెలువడిస్తున్నాను. గతంలో, వర్తమానంలో వివిధ సాహిత్య, సాంస్కృతిక, కళారంగాల్లో కృషి చేసిన, చేస్తున్న తెలుగు ప్రముఖుల్ని గురించి తెలియజేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారిలో, కోరిన వారందరికి “ప్రముఖాంధ్ర” పత్రికను పంపిస్తున్నాను. దీనికి ప్రధానంగా నా ముగ్గురి కుమారుల వెన్నంటిన ప్రోత్సాహమే ఊపిరిగా ఉన్నది.

ఈ తరగని తెలుగువాని వాసి, రాశులను భాషా సంస్కృతులను తెలుగువాడు కాపాడుకోవాలి. తరువాత తరముల వారికి అందించాలి. తెలుగుభాష యుజుర్వేద పరమైనదనీ, బీజాక్షర సంపదనుంచి పుట్టిందని నా విశ్వాసం. ఇంత చక్కటి చిక్కటి తియ్యటి తెలుగు భాషను కనుమరుగు కానీయవద్దు. ఇప్పటి తరం మాతృభాష అయిన మన తెలుగు పట్ల అనాసక్తి చూపుతున్నారనీ, ఈ కారణంగా భాషా వెలుగు తగ్గుతుందేమోనన్న సంశయం కలుగుతూంది. ఈ తరగని తెలుగు భాషా మాధుర్యాన్ని మన తరాలవారికీ, వారినుంచీ భవిష్యత్తరాల వారికీ అందించాలి. మాతృభాష తెలుగు చీకటి తెరల్లోకి పోకుండా తెలుగుకు వెలుగు జూపాలి. భాష కనుమరుగుగైతే జాతి కనుమరుగవుతుంది. కొటాను కోట్ల తెలుగు మహాజనం పలికిన భాష కోటి జనులకే పరిమితమవుతుందనే అపోహకు తావివ్వవద్దు. ప్రభుత్వాలకు భాషపట్ల శ్రద్ధ లేదు. నేను వెళ్ళిన ప్రపంచ దేశాలలో ప్రముఖంగా తెలుగువాడు కనిపిస్తునాడు కానీ వారి వద్ద తెలుగుభాష కనిపించ


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

డంలేదు. కట్టూ బొట్టు ను ఎప్పుడో మరిచాం. కడుపులో ఉన్న తెలుగు మాటలను గొంతుద్వారా పలికిద్దాం. తెలుగు సభల్లో కూడా తెలుగు మాట్లాడే వారు కరువయ్యారు. ఇంగ్లీషులో మాట్లాడుతూ వాటిని తెలుగు మహాసభలనడం సబబు కాదు. తిండీ, బట్టా, కట్టూ, బొట్టూ మరచి, తెలుగుల మనడం సబబా? తెలుగుకు వెలుగు బాట వేసిననాడే తెలుగుకు వెలుగు రేఖలు వస్తాయ్! జై తెలుగు తల్లీ! జై ! జై! తెలుగు తల్లీ! (Based on the talk at TFAS Literary Program on Oct 29, 2011).

## రిఫ్లెక్షన్స్

**దివాకర్ పేరి , Dayton, NJ**

పగిలిన బుడగల ఆత్మ
వలయాకారం లో పరిభ్రమిస్తోంది
కురుస్తున్న వానచినుకులు
ఆ నీటి లో
తమ అస్తిత్వాన్ని
కోల్పోతున్నాయ్
నాలో నేను
మా ఊరి గుడి ముంగిట
కొలను ఒడ్డున కూర్చుని
ఆశల పాశం తో
నిరాశ పీక నోక్కి
స్వార్ధం చాటున
మరుగైన ఆశయాలతో
ఎవరికీ పట్టని
నా దేశ సౌభాగ్యం గురించి
ఆలొచిస్తూ
వర్తమానం లో
జాతి ఆత్మని
వెతుకుతున్నాను

దేశం లో దరిద్రం లా
ఎంతకీ వదలని
మెట్ల మీద పాకుడు
కొలను ఒడ్డున నాచు
మన దౌర్భాగ్యం లా
వాగ్దానాలు చేస్తూ
పార్టీలు మార్చే నాయకుల్లా
బెక బెక లాడుతూ
దూకుతున్న కప్పలు
పదో పాతికో
పంచవర్ష ప్రణాళికలు
గతించినా
అనుక్షణం సమస్యలతో
సతమత మయ్యే
సామాన్యుడి లా
తిండి కోసం అల్లాడుతున్న
ఛిరు చేపలు
పేదల కష్టాన్ని దిగమింగి
పైసలుగా మార్చుకునే

బడా బాబుల్లా
చిరుచేపల్ని మింగే
పెద్ద చేపలు
చైతన్యం సోకని
సగటు మనిషి అంతరంగంలా
రవికిరణం తాకని
అంధకార అంతర్భాగం
...
అవును
ఈ కొలనులో నేను
నా దేశాన్ని చూస్తున్నాను
నా
అంతరంగ అంతర్మధనం లో
జనించిన హాలాహలాన్ని
మింగి
అమృతా విర్భావానికి
దారి చూపే
హరుడెవరా అని
ఆశతో ఎదురు చూస్తున్నాను.

**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone & Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

# SIDDHENDRA
KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

******************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time